


౨వ పేజీలో...

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 14, సెప్టెంబర్ 2024 16 పేజీలు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు జనం మునిగిపోతే అదే వరదలు కొందరికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. నిబంధనలను పాతరవేస్తున్నాయి. హద్దులు మారిపోతున్నాయి. మాట వింటే సక్రమమవుతుంది. లేదంటే అక్రమం అంటూ భారీ యంత్రాలతో ప్రైవేట్ భూములను కబ్జాల మయంగా మార్చేస్తున్నారు. ఈ తరహా ఘటన ఖమ్మంలోని ఖానాపురం చెరువు నుంచి లకారం చెరువు వరకు ఉన్న కాలువపై కొందరు వ్యక్తులు చేస్తున్న పెత్తందారి విధానం ఇది. వారి చెప్పిందే వేదం వారు చేసిందే శాసనం అధికారులైనా ఆపై ప్రజా ప్రతినిధులైనా మంత్రులైనా వారి మాటకు తిరిగే లేకుండా పోతుంది.

నిఘావిభాగం, ప్రభాతవార్త:



# అంతా మా ఇష్టం

## మాట వింటే సక్రమం.. లేదంటే అక్రమం

వాగులు "వంకలు" తిరుగుతున్నాయి

వరద ముంపు వారికి కాసుల వర్షం

గత నాలుగు దశాబ్దాలుగా బల్లేపల్లి, ఖానాపురం, లకారం చెరువు వరకు ఉన్న పంట కాలువ కేవలం తొమ్మిది మీటర్లు అధికారిక లెక్కలు చూపిస్తుండగా బఫర్‌జోన్‌లో మరో రెండు మీటర్లు ఉన్నట్లు అధికారిక లెక్కలు కళ్లముందు కనిపిస్తున్నాయి. కాలక్రమంగా నీటి ప్రవాహం పెరుగుతుండటంతో ఒక చోట

వివరాలు 2 లో..



16వ పేజీలో...

# తేలని మాయమైన.. పైపుల లెక్క

వేంసూరుకు 16వేల పైపులు మంజూరు

పైపుల అదృశ్యం వెనుక ప్రముఖుల హస్తం ..!

సజావుగా పైపులు రికవరీ అయ్యేనా ...?

సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆస్తులు మాయమైనా, దొంగ తనానికి గురైనా అట్టి ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. నూటికి నూరు శాతం రికవరీ చేయాల్సిన బాధ్యత వారిదే. కోట్లాది రూపాయల విలువైన పైపుల విషయం వార్త దినపత్రికలో ప్రచురించే వరకు సంబంధిత శాఖ పట్టించుకోకపోవడమే కాకుండా ఇప్పటి వరకు అట్టి పైపుల లెక్క తేల్చలేక సంబంధితశాఖ అధికారులు మీన మేషాలు లెక్కవేయడాన్ని ఆ శాఖ తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



# భద్రాద్రిలో ఊపందుకుంటున్న.. రాజకీయ వేడి

-బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వివాదం

-రాజీనామా చేసి మళ్ళీ గెలవాలని డా.తెల్లంకు రేగా సవాల్

-రాజీనామా చేసే గులాబీ కండువా కప్పుకున్నావా అంటూ కాంగ్రెస్ నేతల ప్రతి విమర్శ

2 లో..

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త

# అంతా మా ఇష్టం



(మొదటి పేజీ తరువాయి..)

106 అడుగులు, మరో చోట 70 అడుగులు, ఇంకో చోట 30 అడుగులు ఇలా కాలువ తన నైసర్గిక స్వరూపాన్ని మారుస్తూ వరద తాకిడికి అంచులు కొట్టుకుంటూ నీటి ప్రవాహానికి పోవడంతో అక్కడక్కడ వెడల్పు ఉన్నట్లు కనపడుతూ ఉంటుంది. ప్రధానంగా ఈ కాలువ తొమ్మిది మీటర్లు అనగా సుమారు 30 అడుగులు మాత్రమే ఈ పంట కాలువ ఉన్నట్లు ఎన్ఎస్పి డిపార్ట్‌మెంట్‌లో చూపిస్తున్నారు అధికారిక లెక్కలు కానీ గత వందేళ్లలో ఎప్పుడూ రానీ వరద నేడు ఈ ప్రాంతాన్ని వరదలతో ముంచేత్తింది. ప్రభుత్వాలు మారుతున్నప్పుడు ఈ ప్రాంతంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు ఆ పార్టీ వైపు మారుతూ ఉంటారు. మరో పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి గోడ దూకేస్తారు. దీనికి స్థిరత్వమైన నిర్ణయం ఉండదు. పదవులు ఆపై కమీషన్లు అవసరమైతే అక్రమాన్ని కూడా సక్రమం చేసే యోగాని యోదులు వారు. ఇవి చూపించిన వరదలకు జనం నిండా మునిగితే అదే వరదలు ఇప్పుడు వారికి కాసుల వర్షానికి దారి చూపించింది. ఇంకేముంది వారే తహాశీల్దార్ అవతారమెత్తుతున్నారు. వారే రెవిన్యూ ఆర్ఐగా చెలామణి అవుతారు. అడ్డురాళ్లు ఎక్కడ ఉంటాయో కూడా సర్వేయర్ మాదిరిగా హద్దులు చూపిస్తూ అవసరమైతే మారుస్తూ ఉంటారు. అక్రమ మార్గంలో కట్టిన నిర్మాణాలు,వారికి సక్రమంగానే కనిపిస్తాయి. సక్రమంగా ఉన్న నిర్మాణాలు వారి మాట వినకపోతే అక్రమం అంటూ వీధిన పడి ప్రచారం చేస్తుంటారు. గత పదేండ్లుగా వారే ఈ ప్రాంతంలో ప్రజా ప్రతినిధులుగా చెలామణి అవుతున్నారు. వారు చూపించిన వారు ప్రతిపాదించిన గృహ నిర్మాణాలు,అపార్ట్‌మెంట్లు, ప్లాట్ల అమ్మకాలు కొనుగోళ్లు, వారు కనుసన్నల్లోనే జరుగుతూ ఉంటాయి.

న్యూవిజన్ స్కూల్ కిరాణా కొట్టు వద్ద 30 అడుగుల బిడ్జిని నిర్మించారు. ఆ బ్రిడ్జి నిర్మాణం సమయంలోనూ ఆ ప్రజా ప్రతినిధి అన్ని తానై నిర్మించారు. పంట కాలువలో నీటి ప్రవాహం ఏ మేరకు వచ్చిందో దాని తాకిడి ఎంత వరకు ఉంటుందో కొలతలు తీసుకొని ఇంజనీరింగ్ అధికారుల ప్రతిపాదన మేరకు ఆ బిడ్జికి ఇరువైపులా నీళ్లు వెళ్లకుండా బందోబస్తుగా 30 అడుగుల మేర బిడ్జిని నిర్మించారు. ఇది కళ్లముందు కనిపిస్తున్నా అధికారిక లెక్కలు. కానీ ఆ ప్రజా ప్రతినిధి మాట వింటే కాలువ ఆ ప్రాంతంలో వంకలు తిరిగిద్ది. అంటే అక్కడ తొలగించాల్సిన నిర్మాణాలు తొలగించకుండా ఆపోజిట్లో ఉన్న ఖాళీ స్థలం ప్లాటును ఇష్టానుసారంగా త్రవ్వేసి 20 అడుగుల మేర మట్టి కుప్పలు పోసేస్తున్నారు. తొలిగించాల్సిన చోట తొలగించకుండా వాగులను వంకలు, వంకలుగా తిప్పేస్తూ కాసుల వర్షానికి చేయి చాపడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారుతుంది. ఎవరి నోట విన్నా ఇదేమిలా త్రవ్వేస్తున్నారు ఇక్కడ వంకలు ఎందుకు తిరిగింది ఫలానా చోట ఎందుకు వివాదాలు సృష్టిస్తున్నారు అనే దానిపై తీవ్ర చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఈ ప్రాంత వాసులే జరుగుతున్న పరిణామంపై ముక్కున వేలేసుకుంటున్నారు. ఉదాహరణకు ఒకరోజు చిన్నగా ఉన్నప్పుడు ప్రజా అవసరాల మేరకు వాహనాల రద్దీ పెరుగుతున్నప్పుడు సింగిల్ రోడ్ కాస్త డబుల్ రోడ్డు అవుతుంది. డబుల్ రోడ్డు అయ్యే క్రమంలో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభమవుతాయి. కానీ న్యూవిజన్ స్కూల్ ప్రాంతంలో మాత్రం ప్రభుత్వ అధికారులు లెక్కలు చూపిస్తున్నా లెక్కలను అనుసరించి ఈ పంట కాలువ 9 మీటిర్లు అదనంగా మరో 2 మీటర్లు బఫర్‌జోన్‌లో ఉన్నాయి. అంటే సుమారుగా 30 అడుగులు ఈ 30 అడుగులు కాకుండా ఈ ప్రాంతంలో చెలామణి అవుతున్న ఓ నాయకుడు భారీ యంత్రాలను తెప్పించి ఎక్కడ ఖాళీ జాగా కనపడితే దాన్ని తోడేస్తూ, పోగేస్తూ ఒక చోట 10 అడుగులు, మరో చోట 20 అడుగులు, మరో చోట 30 అడుగులు సైతం పెంచి ఇష్టానుసారంగా వాగులను వంకలు తిప్పేస్తున్నారు. అధికారులు చేయాల్సిన పనిని కుర్చి వేసుకొని అంగబలంతో అర్ధబలంతో పైనున్న ప్రజాప్రతినిధుల అండదండలతో సామాన్యులు కొనుగోళ్లు చేసిన ప్లాట్లలో తోడేసిన మట్టిని గుట్టలు గుట్టలుగా పోగు చేస్తూ అక్రమ నిర్మాణాలు అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆపవాదు వారిపై వస్తుందని స్థానిక ప్రజలే చర్చించుకుంటున్నారు. వాస్తవంగా ఎన్ఎస్పి అధికారులు, రెవిన్యూ అధికారులు, నగర పాలక అధికారులు చేయాల్సిన పనులను అన్ని తానై కుర్చి వేసుకొని కర్రపెత్తనం చేయడం చర్చనీయాంశంగా మారింది.

ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో సక్రమంగా ప్రజలు వేసిన ఓట్లతో గెలవాల్సిన వారు పోటిలో ఉన్న ప్రత్యర్థికి డబ్బు ఆశ చూపి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో పోటి చేసిన అభ్యర్థులను 2లక్షల మంది జనాభాను ఆశ్చర్యానికి గురి చేసింది. నాడు చేసిన ఇటువంటి కార్యక్రమానికి నేడు చేస్తున్న ఈ పనులకు మద్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు ఎక్కడ నలుగురు కలిస్తే అక్కడ చర్చించుకుంటున్నారు. ప్రజల శ్రేయస్సు కోసం చేసే పని అధికారులను వెంట పెట్టుకొని చేయాల్సి ఉంటుంది. కానీ అంతా మా ఇష్టం అనే తరహాలో ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం మాట వినని వారి ప్లాట్లను ద్వంసం చేస్తాం అడ్డు వచ్చిన వారి భవనాలను కూల్చేస్తాం అంటూ కర్ర పెత్తనం చేస్తే భవిష్యత్తులో ప్రజలు ఓటు రూపంలో చెప్పె సమాధానానికి బాధ్యత వహించాల్సి వస్తుంది.

**– అందరికి ఒకే న్యాయం ఉండాలి –**

కాలువ ప్రారంభం నుంచి చివరి వరకు ఒకే కొలతలు ఉండి ఆ కొలతల పరిధిలోకి వచ్చే భవనాలుగానీ, ప్రహరీ గోడలు కానీ ఇతర ఏ నిర్మాణాలు కానీ వచ్చి ఉంటే రెండు వైపులా తొలగిస్తామంటే ఎవరికి ఇబ్బంది ఉండదు. కానీ ఒక వైపు ఎక్కువ మట్టిని తోడేసి మరో వైపు ఉన్న నిర్మాణాలను కాపాడటం కోసం అడ్డగోలుగా వాగులను, వంకలు తిప్పితే అధికారులు చూపిస్తున్న లెక్కలకు భవన నిర్మాణ సమయంలో అధికారులు చూపించిన హద్దులకు జారీ చేసిన ఎన్ఓసిలకు ప్రజా కోర్టులో నిలబడి సమాధానాలు చెప్పుకోవాల్సిన పరిస్థితి దారితీస్తది. ఒక్క అడుగు వేసే ముందు ఎవరైనా వెనుక ముందు ఆలోచించుకోవడం మంచిది.

# భద్రాద్రిలో ఊపందుకుంటున్న రాజకీయ వేడి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా బీఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ నివాసంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హై కోర్టు ఇచ్చిన ఆదేశాలతో భద్రాచలంలో ఉప ఎన్నికలలో జరుగుతాయనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ కార్యకర్తలను అప్రమత్తం చేయడానికే ఈ ఆకస్మిక పర్యటన నిర్వహించారని పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రేగా కాంతారావు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అదేవిధంగా రేగా కాంతారావు వాఖ్యాలపై ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాటుగా స్పందించారు. ఇరువురి వాగ్వివాదం భద్రాచలం నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది.



**–ప్రజా పాలన పేరుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు ... రేగా**

కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది అప్రజాస్వామ్య చర్య అని, రాజీనామా చేసి మాట్లాడాలని మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సవాల్ విసిరారు. మొన్న మాజీ మంత్రి హరీష్‌రావు ఇంటిపై దాడి, ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వస్తే కారుపైన దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై ఎందుకు చట్టప్రకారం చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పథకం ప్రకారం బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని, వీరి చేష్టల వలన హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని, అల్లర్లు జరిగితే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా అని మండిపడ్డారు. పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్ళీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుందని, శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని హితవు పలికారు. ఈ దాడులన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కన్నుసన్నల్లో జరుగుతున్నాయని, రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ నాయకుల చేతిలో మల్లోసారి బలవుతుందటే చూస్తూ ఊరుకోమని, తగిణ గుణపాఠం ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటామని, దమ్ముంటే పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేసి మళ్ళీ గెలవండి చూద్దాం అంటూ ఎద్దేవా చేశారు. అధికారం ఎవరి సొత్తు కాదని, భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదేనని జోష్యం చెప్పారు. అభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలియపరచాలని అన్నారు. ఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, గొడపర్తి నర్సింహమూర్తి, సాగి శ్రీనివాసరాజు, అకోజు సునీల్‌కుమార్, ఉడత రమేష్, దానియేలు ప్రదీప్, యువరాజు, ఐనాల రామకృష్ణ, ప్రకాష్, అనిల్, నాగరాజు, రాణి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

**–ఖబడ్ధార్ రేగా కాంతారావు**

**–కాంగ్రెస్ పార్టీలో గెలిచి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లోకి వెళ్ళవా ..?**

శుక్రవారం భద్రాచలం విచ్చేసి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుపై విమర్శల వర్షం కురిపించిన మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావుపై డా.తెల్లం వెంకట్రావు అనుచరులు ఘాటుగా స్పందించారు. ఖబడ్దార్ రేగా కాంతారావు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గురించి తప్పుగా మాట్లాడితే ఉపేక్షించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదా ఉండి ఒక్క బీఆర్ఎస్ నియోజకవర్గంలో మీ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయి చివరి నీవు కూడా గెలవలేకపోయావని అటువంటిది సొంత ఇమేజ్‌తో గెలిచిన డా.తెల్లం వెంకట్రావును విమర్శించడం సబబు కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి గులాబీ తీర్థం పుచ్చుకుని పార్టీ ఫిరాయించినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే వెళ్ళవా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ విఫ్‌గా, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదాలో భద్రాచలంకు చేసిన అభివృద్ధి ఏంటో వివరించాలని కోరారు. కేవలం ఎన్నికల వేళ కరకట్ట పటిష్టతకు రూ.39కోట్లు మాత్రమే మంజూరు చేతులు దులుపుకున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల కృషితో మరిన్ని నిధులు కేటాయించి కరకట్ట నిర్మాణ పనుల చేపట్టడం కారణంగా గోదావరి వరదల్లో ఒక్క చుక్క భద్రాచలం పట్టణంలోకి రాలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10కోట్లు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి రూ.60కోట్లను మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. ఒకవేళ ఉప ఎన్నికల్లో వస్తే భద్రాద్రి ప్రజలు స్థానికుడైన డా.తెల్లం వెంకట్రావుకే పట్టం కడతారని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, మామిడి పుల్లారావు, చుక్క సుధాకర్, గాడి విజయ్, నాగేంద్ర, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## టేకులపల్లిలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాలు

టేకులపల్లి , ప్రభాతవార్త సెప్టెంబర్ 13
టేకులపల్లి మండల వ్యాప్తంగా గణేశ్ మండపాల్లో ఘనంగా శుక్రవారం



కుంకుమ పూజ కార్యక్రమానలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో మహిళలు కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. టేకులపల్లి బోడ్ రోడ్‌సెంటర్, బస్టాండ్ సెంటర్, గోల్యాతండా , మండల వ్యాప్తంగా పలు గణేశ్ మండపాల్లో ఘనంగా నిర్వహించారు.

## ఖమ్మం వరద బాధితులకు దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణి

కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త
కల్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కల్లూరు మండల మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దారా సురేష్ తండ్రి దారా నాగేశ్వరరావు




వర్ధంతి సందర్భంగా ఖమ్మం మున్నేరు వరద బాధితులకు శుక్రవారం సుమారు రూ. 10 వేలు విలువగల దుప్పట్లు, టవళ్ళు, నిత్యావసరాలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా దారా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో తమకు తోచినంత సహాయం చేసి వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. పుట్టినరోజు, పెళ్ళి రోజులకు జరుపుకునే ఖర్చులతో వరద బాధితులకు సహాయం చేస్తే వారికి ఒక రోజు భోజనం పెట్టినవారమవుతామని అన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ సీఐ గా రాజిరెడ్డి బాధ్యతలు స్వీకరణ



క్రైం ఖమ్మం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ ఒకటవ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిలకా రాజిరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మల్టీ జోన్ ఐజిపి ఎ. చంద్రశేఖర్ రెడ్డి జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల మేరకు ఆయన విధుల్లో చేరారు. అనంతరం కమీషనర్ కార్యాలయంలో కమీషనర్ సునీల్‌దత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు.

## అక్రమ అరెస్టులు శోచనీయం

క్రైం ఖమ్మం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
ఖమ్మం నగరంలోని ఇండ్లలో నివసిస్తున్న భారాసా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం శోచనియమని నగర కమిటీ తీవ్రంగా ఖండించింది హైదరాబాదులో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పై జరిగిని దాడికి నిరసనగా ఖమ్మంలో కూడా ఆ పార్టీ పిలుపునివ్వడంతో ముందస్తుగా వారిని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పోలీస్ ప్యామిలీ ప్రాంగణంలో అన్నదానం

### - పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ప్రారంభం

క్రైం ఖమ్మం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
ఖమ్మం నగరంలోని పోలీస్ ప్యామిలీ ప్రాంగణంలో శుక్రవారం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నదానం ప్రారంభించారు. గణపతి నవరాత్రి



ఉత్సవాల సందర్భంగా పోలీస్ కుటుంబాలు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్ధులతో కలిసి కమీషనర్ సిబ్బందికి స్వయంగా భోజనాలు వడ్డించారు. ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు నరేష్‌కుమార్, విజయబాబు, ఎఆర్ ఎసిపి నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్ఎస్సైలు కామరాజు, శ్రీశైలం, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగుల్‌మీరా, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మధిర, సెప్టెంబర్13ప్రభాతవార్త
బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్‌రావు ఇచ్చిన పిలుపులో బాగంగా



హైదరాబాద్‌కు తరలివెళ్తున్నారన్న సమాచారంతో మధిరపట్టణానికి చెందిన పార్టీ నాయకులు మొండితోకజయాకర్, కౌన్సిలర్ వైవిఅప్పారావు, కనుమూరివెంకటేశ్వరరావు, రావూరిశ్రీను లను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి సంబందించి జరిగిన సంఘటనలో పోలీసులు హరీష్‌రావుతో పాటు పలువురు నాయకులను గురువారం అరెస్ట్‌చేసిన సంగతివిదితమే.

## 10వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి....

కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
ప్రభుత్వం 10వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి. శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. ఎస్‌జి టిలకు ప్రమోషన్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామేపల్లి మండలంలో ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఐదు డిఏలు ఇవ్వవలసి ఉందని వెంటనే ప్రకటించాలని, అదేవిధంగా పిఆర్సి ప్రకటించాలని అన్నారు. ఆశ్రమ హైస్కూల్ లోని సిఆర్టిల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వై. పద్మ, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, జిల్లా బాధ్యులు నాగు, మున్వర్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## చెట్టుకు చిక్కున్న గుర్తు తెలియని మృతదేహం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



రామచంద్రాపురం గ్రామం వద్ద గల పాలేరు ఏటివాగులో శుక్రవారం గుర్తు పట్టడానికి వీలులేని మృతదేహం చెట్టుకు చిక్కుకుంది. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన ఈ మృతదేహం కొట్టుకు వచ్చినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ పోలీసు సిబ్బందితో వెళ్ళి సదరు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు.

## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త
మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన ఓ రైతు విద్యుత్‌షాక్‌తో దుర్మరణం చెందాడు. చెన్నూరు రోడ్డు వద్ద ఉన్న తన పంట పొలంలో రైతు యరమల వెంకటరెడ్డి (60) విద్యుత్ మోటార్



ఆన్‌చేయడానికి వెళ్ళగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటరెడ్డి మరణంతో రంగాపురంలో విషాదం నెలకొంది. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, పిల్లలున్నారు.

## బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

వైరా, సెప్టెంబర్13, ప్రభాతవార్త:
వైరాలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ వెల్లకొండ ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, ఏదునూరి శ్రీనివాసరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, అప్పం సురేష్, దొంతెబోయిన గోపి, ఆదూరి ప్రేమ్‌కుమార్, వజినేపల్లి చక్రవర్తి, యంద్రాతి



గోపాలరావు, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, సింగారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ అమానుషం

**కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత తన్నీరు హరీష్ రావు అరెస్ట్ అమానుషమని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు, కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ శుక్రవారం అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ముసుగులో నియంత పాలన నడుస్తుందని, సైబరాదాద్ పోలీస్ కమిషనరేట్ కు వెళ్లిన హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు పాశవిక తీరును తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని, కాంగ్రెస్ శ్రేణుల వైఖరి మారాలన్నారు. దాడికి పాల్పడిన అధికార పార్టీకి చెందిన వారిపై కేసులు నమోదు చేసి సత్వరమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.




## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం భారత కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా, అదేవిధంగా ఏఐటీయూసీ డివిజన్ నాయకుడు బల్లా సాయికుమార్ మొదటి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ నాయకుడు సాధనపల్లి సతీష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో తెలంగాణ ప్రజలకు రూ.10వేల ఎకరాలను పంచినటువంటి ఘనత సీపీఐ పార్టీకు చెందుతుందని అన్నారు. అదేవిధంగా దున్నేవాడిదే భూమిని నినాదాన్ని ఇస్తుందని, కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజలు అసలు భాష అన్నారు. మరి పోరాట స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం అనేక భూ పోరాటాలు చేసి భూములను పేద ప్రజలకు పంచన చరిత్ర సీపీఐకు మాత్రమే ఉందని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ నాయకుడు బల్లా సాయికుమార్ మొదటి వర్ధంతిని సందర్భంగా సాయికుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. డివిజన్‌లో కార్మిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని కార్మిక రంగ సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని, ఆశయ సాధన కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు,ఏఐటీయూసీ నాయకులు పితాని మనసే, చిట్టిపోతుల కృష్ణయ్య, కంభంమెట్టు శ్రీనివాస్, కవిటపూ మహేష్, నారపొంగు ఏసు, అజీమ్, మోహన్‌రావు, వైకుంఠరావు, వంశీ పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని ఉరి తీయాలని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) భద్రాచలం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలి జాతీయ రహదారి వద్ద మానవహారం నిర్వహించి ఏఎస్పీ కార్యాలయం వద్ద పట్టణ ఎస్సై విజయలక్ష్మికు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ .. ఈ నెల ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్‌లో ఆదివాసీ మహిళ తన సోదరుడికి రాఖీ కట్టడం కోసం ఆటో ఎక్కి ప్రయాణిస్తున్న సందర్భంలో ఆటో డ్రైవర్ నిర్మానుషంగా ఉన్న అటవీ ప్రాంతంలోకి తీసుకుని వెళ్ళి బలవంతంగా లాక్కెళ్ళి అత్యాచారం చేసి, హత్యాయత్నం చేయాలని బండరాళ్ళతో కొట్టి మరణించిందని భావించిన ఆ వ్యక్తి అక్కడి నుంచి వెళ్లగా అనంతరం స్పృహలోకి వచ్చిన మహిళ రోడ్డు పైకి వచ్చిందని, గమనించిన ప్రయాణికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారని పేర్కొన్నారు. ఇట్టి సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసున వేగవంతం చేసి నిందితుడికి ఉరిశిక్ష పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంజా ధర్మ, కుంజా రమాదేవి, పూనెం కృష్ణదొర, ముర్ల రమేష్, కారం పుల్లయ్య, కొండ్రు సుధారాణి, సోయం జోగారావు, కుంజా శ్రీను, జగ్గా పుల్లయ్య, జగ్గా కుమారి, శీలం దుర్గ, వాడే వీరస్వామి, కణితి రాధ, సోడే నాగమణి, కంగాల రమణకుమారి, తోకల దుర్గాప్రసాద్, గురజాల వెంకటేశ్వర్లు, ఇర్ప శ్రీనివాస్, నల్లబోయిన బాబురావు, సోడి నాగరత్నం, సాధనపల్లి సతీష్, దాసరి శేఖర్, అలవాల రాజా, ముద్దా పిచ్చయ్య, మునిగెల శివప్రశాంత్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య 70వ జన్మదినం సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మహంకాళి రామారావు ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఉన్న రోగులకు, వృద్ధులకు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, నియోజకవర్గ అధ్యక్షుడు నిదానపల్లి బాలకృష్ణ, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుఉడ జమ్మి సాయిరాం, బీసీ నాయకులు లక్ష్మణ్‌తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



వర్షాకాలం నడుస్తున్నందున ఆదివాసీ, గిరిజన గ్రామాలలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలుతున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గిరిజనులకు వైద్య సేవలు అందించాలని ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డ్రగ్‌స్టోర్, లాబరేటరీ, హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులను వైద్య చికిత్సలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. వైద్యసిబ్బంది, వైద్యాధికారులు తాము పనిచేసే పీహెచ్‌సీలలో స్థానికంగా ఉంటూ 24 గంటలు గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగుల పట్ల ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ వారికి సరైన వైద్యం అందించాలని అన్నారు. హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగుల ఓపీ రిజిష్టర్ సక్రమంగా నిర్వహించాలని, అలాగే గిరిజన గ్రామాలలో సికిల్‌సెల్ ఎనిమియా గురించి అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్నారు. ఎలాంటి జ్వరమైన రక్తపూతల సేకరించి మలేరియా ఉన్నట్లయితే పూర్తి చికిత్స అందించి మిగతా వ్యాధుల కోసం టీ హబ్‌కు రక్త నమూనాలు పంపించి రిపోర్టులు వచ్చాక పూర్తి చికిత్స అందే విధంగా గిరిజనులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. హెల్త్‌సెంటర్‌లోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జీపీఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు ఎవరు రాత్రిపూట బయటకు వెళ్లకుండా చూడాలని, ఎవరికైనా విద్యార్థులకు ఆరోగ్యం బాగా లేకపోతే వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్‌సీ కేంద్రానికి తీసుకెళ్ళి వైద్య పరీక్షలు చేయించాలని టీచర్లకు సూచించారు. అనంతరం విద్యార్థుల చేత సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను పిల్లల చేత అడిగి తెలుసుకుని గణితంలో సరైన సమాధానం చెప్పకోవడంతో సంబంధిత ఉపాధ్యాయుని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్తేశ్వరరావు, డాక్టర్‌లు అనిత, సబితా రెడ్డి, మౌనిక, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

రెడ్డిపాలెం గ్రామంలో శాంతి స్కూల్ సెంటర్ నందు శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక స్వామి వారి మండపంలో గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. రామనామ స్మరణతో ప్రాంతం అంతా భక్తి పారవస్యంతో తేలింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చాలీసా పారాయణం గావించారు. కమిటీ సభ్యులు స్వయంగా పారాయణంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, హనుమాన్ చాలీసా పారాయణం బృందం భక్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రదర్శన

**-నేటి నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ**

**-ఎంపీడీవో జమలారెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రకారం శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఓటర్ల జాబితా ప్రచురించామని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల కార్యాలయాల నందు ఓటర్ ముసాయిదా జాబితా ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు. సారపాకకు సంబంధించి రెండు పంచాయతీల ఏర్పాటు పూర్తి స్థాయిలో జరగనందున తాత్కాలికంగా ఆ పంచాయతీ పరిధిలో ఓటరు జాబితాను ప్రచురించలేదని తెలిపారు. నేటి నుంచి 21వ తేదీ వరకు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను ఏమైనా ఉన్నచో స్వీకరిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం ఉంటుందని తెలియజేశారు. 26వ తేదీన అభ్యంతరాలన్నిటిని పరిశీలించి వాటిని పరిష్కరించుతామని పేర్కొన్నారు. తుది ఓటర్ జాబితాను ఈ నెల 28న ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డు నందు ప్రచురిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ, సూపరింటెండెంట్ రవీందర్, యూడీసీ రఘు, జూనియర్ అసిస్టెంట్ మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రాజకీయాలకు తీరని లోటు సీతారాం ఏచూరి మరణం

**-మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో సీపీయం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. సభలో సీపీయం పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ .. ఏచూరి సీతారాం మరణం వారి కుటుంబానికి, సీపీయం పార్టీకే కాదు జాతీయ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పాల్గొని అంచెలంచెలుగా ఎదిగి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. ఆయన సాశయాలను ముందుకు సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీయం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య, సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు సరియం కోటేశ్వరరావు, కొర్సా చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, మహమ్మద్ భేగ్, గుడ్ల సాయిరెడ్డి, కాక కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, తెల్లం ధర్మయ్య, త్రినాథ్, బైరెడ్డి సతీష్, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# తోగ్గూడెం క్వారీల నిర్వాహకులతో అడిషనల్ ఎస్పీ ప్రత్యేక సమావేశం

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణ పరిధిలోని తోగ్గూడెం గ్రామంలోని ఏడు క్రషర్ క్వారీలను అదనపు ఎస్పీ పరితోష్ పంకజ్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో పేలుడు పదార్థాల వినియోగానికి



సంబంధించిన రికార్డులను పరిశీలించగా సక్రమమైన నిర్వహణ లేక లోపాలను గుర్తించారు. ఈ కారణంగా క్వారీ యజమానులతో ఓఎస్డీ కార్యాలయంలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. క్వారీ యజమానులకు, సరైన క్వారి నిర్వహణ పద్దతుల గురించి తెలిపారు. క్వారీ నిర్వాహకులపై పాత కేసుల గురించి వివరించారు. అసాంఘిక వ్యక్తులకు సహకరిస్తే బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని,క్వారీలో రికార్డుల నిర్వహన సరిగా ఉండాలని, క్వారీ వచ్చిన మెటీరియల్ వినియోగించిన, మిగిలిన వాటికి సంబంధించి ఆయా రికార్డులలో ఎప్పటికప్పుడు నమోదు సక్రమంగా ఉండాలని అన్నారు. క్వారీని తనిఖీ చేసిన వారిలో పాల్వంచ సీఐ, ఎస్సైలు ఉన్నారు.

# హైదరాబాద్‌లో జరిగిన సంఘటన అత్యంత దారుణం

**- ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది**

**- విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరిగిన సంఘటన అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యేపై పట్టపగలు ఇంటిపై పడి హత్యాయత్నం చేయడం సరికాదని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘటనను ఖండించి కేసులు పెట్టాలని అడిగిన మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తన్నీరు హరీష్‌రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్రను, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలను సహ మిగిలిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేసి గంటల తరబడి సిటీ మొత్తం తిప్పుతూ చిత్రహింసలకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలించే నైతిక హక్కు కోల్పోయారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నాటి సీఎం కేసీఆర్ ఇలాంటి వాటిని ఎప్పుడు ప్రోత్సహించలేదని, ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడి తెలంగాణ సాధించిన వ్యకినత కేసీఆర్ అని అన్నారు. పదేండ్ల పాలన శాంతియుతంగానే ఉందని, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టి ప్రజలను మోసగించడం చూస్తు ఉంటున్నామని తెలంగాణలో కాంగ్రెస్ గూండాగిరి నడుస్తుందని ఆరోపించారు. దీనిని ప్రతీ ఒక్కరూ గ్రహించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, దాటదర్ యాదవ్, కౌన్సిలర్లు బండారి రుక్మాంగదర్, వేముల ప్రసాద్, అంబుల వేణు, సుజాత, బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, భూక్యా సోనా తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మంటపాల్లో చైర్‌పర్సన్ పూజలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు మున్సిపాలిటీలోని 1వ వార్డు, 5వ వార్డు, 6వ వార్డులో వినాయక మంటపాలను మున్సిపల్



చైర్‌పర్సన్ కాపుసీతాలక్ష్మీ సందర్శించి గణేశుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మంటపాల వద్ద ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజల్లో వార్డు కౌన్సిలర్లు తలుగు అనీల్, విజయ్, కో ఆప్షన్ మెంబర్ యాకూబ్‌పాషా, మాజీ కౌన్సిలర్ తాండ్ర శ్రీను, ఈదుపు శ్రీను, జల్లి వెంకటేశ్వర్లు, మద్దెల వెంకటయ్య, గొర్రె నారాయణ, వినోద్‌బాబు, దాసరి నరసింహారావు, హరి, మడిపల్లి రాజేష్, శనం సాయికిరణ్, మోక్ష, టింకు, రమేష్, శిరీష పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాంఏచూరి మృతికి బార్ సంతాపం

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు సంతాపం తెలిపారు. బార్



ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, అరకల కరుణాకర్, దూదిపాల రవికుమార్, న్యాయవాదులు శివరాంప్రసాద్, గడిదేశి కాంతయ్య, రమేష్‌కుమార్ మక్కడ్, పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు బాబురావు, వీవీ సుధాకర్‌రావు, వి.పురుషోత్తంరావు, ఆర్. విజయ్‌కుమార్, జీవీకే మనోహర్, ఏ.రాంప్రసాద్‌రావు, జే.గోపీకృష్ణ, దుండ్ర రమేష్, రామూర్తి, అడపాల మహాలక్ష్మీ, మునిగడప వెంకన్న, మురళీధర్, శ్రీధర్, రాజేందర్, నన్నెబోయిన రాంబాబు, మురళీకృష్ణ, శేషావతారం, మంగీలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావులు ఉన్నారు.

# కార్మికవర్గ పక్షపాతి ఏచూరికి లాల్‌సలామ్

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

సీపీఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వల్ల దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత కార్మిక ఉద్యమానికి ఏచూరి మరణం తీరనిలోటని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వీఎస్ రావు, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏచూరి సంతాప సభ జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీఎస్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా కార్మిక వర్గ పోరాటాలకు బాసటగా నిలుస్తూ చట్టసభల్లో కార్మిక హక్కుల కోసం పని గంటల కోసం కనీస వేతన ఒప్పందాలలో చట్టంలో ఉన్న లొసుగులను బహిర్గతం చేసి కార్మికుల శ్రమను గౌరవించి పనికి తగ్గ వేతన సవరణ చేయాలని పార్లమెంట్‌లో గొంతెత్తి చాటిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, జాకబ్, వైఎస్ రావు, ఎన్నెస్ రాజు, బత్తుల నాగేశ్వరరావు, భాస్కర్‌లు పాల్గొన్నారు.






# ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలి : కామేష్

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**


ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో... జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న గ్రామాల పరిధిలో చెరువులు



ఆక్రమణలకు గురయ్యాయని, ఎక్కడికక్కడ బహుళ అంతస్తులు భవనాలు నిర్మించారని, ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌లలో విచ్చలవిడిగా ఆక్ర మణలు చేసి నిర్మాణాలు చేపట్టారని, కొంతమంది రాజకీయ నాయకులు డబ్బున్న స్వార్థపరులు చెరువులను ఆక్రమించుకొని ఇళ్లు కట్టుకోవడం, బహుళ అంతస్తులు భవనాలు, నిర్మించడం లేకపోతే ఆ స్థలాలను ఆక్ర మించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి అమ్ముకోవడం చేస్తున్నారని, చుం చుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ పట్టణ, మం డలాల్లో జరిగిన ఈ ఆక్రమణలపై ఇరిగేషన్ అగ్రికల్చర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని కోరారు.

# వినాయక మంటపంలో సామూహిక కుంకుమ పూజలు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**



మండలంలోని గోప్ ఏరియాలోని వినాయక మంటపంలో అత్యంత వైభవంగా మహిళలచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని శ్రీధర్ పూజారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏరియా మహిళలు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఆ విఘ్న వినాయకుడు అందరి విఘ్నాలు తొలగించి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

# వినాయక నిమజ్జనంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలి -ఎస్ఐ కె రాజశేఖర్

**ములకలపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

వినాయక నిమజ్జనంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ సూచించారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వర నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు, ఆడవాళ్ళు, వృద్ధుల విషయంలో కమిటి సభ్యులు జాగ్రత్త పాటించాలని ఎస్ఐ తెలియజేశారు. నీటిలో నిమజ్జనం చేసే సమయంలో ఎవరు పడితే వాళ్ళు నీటిలోకి దిగరాదని, ఈత వచ్చిన వాళ్ళు మాత్రమే నీటిలో దిగి కార్యక్రమాన్ని జరిపించుకోవాలని అన్నారు. పోలీస్ సిబ్బంది ఎళ్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా సంతోషకరమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని భక్తులకు తెలియజేశారు. ఎవరైనా నియమ నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తప్పదని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి తగు ఏర్పాట్లు కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కావున మండలంలోని భక్తులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉమ్మడి జిల్లాల నూతన కమిటీ ఏర్పాటు

చుంచుపల్లి, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
పెంతెకోస్తు ప్రార్ధనా మందిరం రామన్నపేట వరంగల్‌లో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జున్ను యిర్మియా



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ బాలస్వామి, జాతీయ జాయింట్ సెక్రటరీ సుదర్శన్‌పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు అధ్యక్షుడిగా రెవరెండ్ టి. ఇమ్మానియేల్, వరంగల్ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడిగా జన్ను రాజు, ప్రధాన కార్యదర్శిగా జన్ను భాస్కర్, హన్మకొండ జిల్లా ట్రెజరర్‌గా రెవరెండ్ ఇమ్మడి జాన్‌పాల్‌ను ప్రకటించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రదర్శన

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
లక్ష్మీదేవిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఓటర్ల జాబితాను అధికారులు ప్రదర్శించారు. పంచాయతీ ఎన్నికల నేపద్యంలో



ఈ ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందని, మండలంలోని ఓటర్లు ఎవరైనా జాబితాలో తమ పేర్లు లేకపోయినా, తప్పులు ఏమైనా ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని ఎంపీడీవో చలపతిరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధుడినికి ఘనంగా పూజలు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
మండలంలోని అశోక్‌నగర్ కాలనీలో ఉన్న విజయవిఘ్నేశ్వరుని



మంటపంలో శుక్రవారం ఉదయం 50 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్దలతో గణనాధుడిని స్మరిస్తూ ఘనంగా హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, అశోక్‌నగర్ కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## త్యాగాల వడిలో నెలకొరిగిన కాంమ్రేడ్ నర్సన్న

ఆళ్ళపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
మండల పరిదిలోని లక్ష్మీపురం గ్రామంలో సీపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు త్యాగాల వడిలో నెలకొరిగిన కాంమ్రేడ్ పూనెం నర్సన్నకు ఆదివాసి పోరమ్ రాష్ట్ర కన్వినర్ ముక్తి సత్యం అఖిలభారత రైతుకూలిసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బట్టు ప్రసాద్.పూనెం రంగన్న మండల కమిటి తరుపున విప్లవజోహర్లు తెలుపుతూ నివాళులర్పించి వారి కుటుంభానికి ప్రగడ సానుభూతి తెలపారు అనంతరం సంతాప సభలో బత్తిన సత్యం అధ్యక్షతన వారు మాట్లాడుతూ కాంమ్రేడ్ పూనెం నర్సన్న విప్లవ పార్టీలో 1980 నుండి ఇప్పటివరకు పనిచేశారని పేద ప్రజలకోసం భూమికోసం భుక్తి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారని ప్రజల పక్షాన పోడు భూముల హక్కులకోసం పోరాడరని నిర్బంధం జైలు జీవితం కూడ గడిపారని అయన త్యాగం మర్చలేనిదని వారన్నారు. ఈకార్యక్రమంలో కోరం సీతరాములు కృష్ణ.శేఖర్.లాజర్ రమేష్ వీరబద్రం పాల్గొన్నారు.



## నాగారం చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టాలి

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచలోని కొన్ని ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, వారిని అధికారులు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ



మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కొత్వాల కలెక్టర్‌ను కలిసి సమస్యలు వివరించారు. గత సంవత్సరం వర్షాలతో పాల్వంచ మండలంలోని నాగారం చెక్‌డ్యాం కొట్టుకుపోయిందని, చెక్‌డ్యాం లేకపోవడం వల్ల ఇటీవల వర్షాలతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. వందలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని, వారికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గృహాల్లో నీరు నిలిచి ఇళ్లు దెబ్బతిన్నాయని, మారుమూల గిరిజన ప్రాంతమైన ఉల్వనూరు చుట్టుపక్కల గ్రామాల్లోని ఇళ్లు తీవ్ర వర్షాలతో దెబ్బతిన్నాయని, వాటిని గుర్తించి 52 ఇండ్లకు ఒక్కొక్కరికి రూ.16,500 పరిహారం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సలమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికై నిత్యం కృషి చేస్తున్న కలెక్టర్‌ను కొత్వాల సన్మానించారు. ఆయన వెంట యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వినాయక మంటపాలను సందర్శించిన ఎండీ రజాక్

రుద్రంపూర్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్, ధన్బాద్, రామవరంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాలను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సందర్శించారు. వినాయక నవరాత్రులు, పిల్లలు, పెద్దలు, కులమతాలకు అతీతంగా ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పారు. జానీపాషా, మల్లారపు కొమరయ్య, జెటిటన మోహన్, హరిసింగ్, శ్రీనివాస్ నాయక్, మడు మోహన్ దొమ్మేటి నాగేశ్వరరావు, శ్రీదేవి బాబు దంపతులు, కుమార్, శ్రీనివాస్, మంతల నరసింహారావు, నరసారావు, బి.నరసింహారావు, డి.వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బాలాజీ, పోశం ఎనివాస్, సకినాల సమ్మయ్య, మోహన్‌రెడినడ, భరత్, సీహెచ్ కుమార్, భాను కమల్, శంకర్, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.






## ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఓజోన్ పొర ముఖ్య పాత్రను వివరిస్తూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (అటానమస్) పాల్వంచలో రంగవల్లిక



పోటీలను కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులు తమ



రంగవల్లుల ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ... సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాల నుంచి ఓజోన్‌పొర మానవాళిని రక్షిస్తుందని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రొఫెసర్లు మాధవి, వెంకటేశ్వర్లు, అరుణకుమారి, రమేష్, కామేశ్వరరావు, స్వరూపరాణి, శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్, కే.రాంబాబు, శ్రీదేవి, విమల దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజేందర్‌రావు అకాల మృతి విచారకరం

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:
కొత్తగూడెంలోని ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ విజేందర్‌రావు అకాల మృతి



విచారకరమని, ఆయన మృతికి ఒక మంచి వైద్యుడిని కోల్పోయామని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణానికి చెందిన ప్రముక వైద్యుడు అనారోగ్యంతో మరణించగా కొత్వాల ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, మసూద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ప్రజలను చైతన్యవంతులను చేసేది సాహిత్యమే

## -అసిస్టెంట్ ప్రొ.ఇనపనూరికిరణ్‌కుమార్

మధిర,సెప్టెంబర్13ప్రభాతవార్త

ప్రాచీనకాలం నుండి నేటితరం వరకు ప్రజలను చైతన్యవంతులను చేసేది సాహిత్యమేనని, ఇది సమాజానికి హితాన్ని కలిగిస్తుందని ఎస్ఆం



అండ్‌బిజెఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొ.ఇనపనూరికిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మధిర ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సాహిత్యం- ప్రయోజనాలు' అనే అంశంపై తెలుగువిబాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసకార్యక్రమం విబాగాధిపతి డా.ఎస్.ఇందిర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఇనపనూరి సందేశమిస్తూ సాహిత్యమే సమాజానికి హితాన్ని కలిగిస్తుందని, సాహిత్య అధ్యయనం వలననే ఎన్నో ఉద్యమాలు జరిగి ప్రజలు అభివృద్ధిని సాధించారన్నారు. అధ్యయన సంస్కృతి గొప్పతనాన్ని తెలుసుకుని విస్తృతంగా సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# అన్నదానంను ప్రారంభించిన 'నందిని'

## -మండపాలలో ప్రత్యేక పూజలు

మధిర,సెప్టెంబర్13ప్రభాతవార్త

గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని మధిర పట్టణంలో ఏర్పాటుచేసిన పలు గణేష్‌మండపాలలో శుక్రవారం డిప్యూటీసిఎం



మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని ప్రత్యేక పూజలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వవార్డులో, ఆత్కూరు గ్రామంలో ఏర్పాటుచేసిన గణేష్‌మండపాలలో పూజలు చేసారు. ఈకార్యక్రమాలలో నాయకులు సూరం శెట్టికిశోర్, దారా బాలరాజు,బొల్లెపోగుసత్యానందం,మీనుగుచైతన్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 'ఏచూరి'కి ఘననివాళులు

మధిర,సెప్టెంబర్13ప్రభాతవార్త

విద్యార్ధిదశనుండి పార్టీ జాతీయకార్యదర్శిగా నిష్కళంక రాజకీయనాయకునిగా కా.సీతారాం ఏచూరి నిర్వహించిన పాత్ర వామపక చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆపార్టీ జిల్లా నాయకుడు శీలంనర్సింహారావు అన్నారు. ఏచూరి సంతాపసభను శుక్రవారం మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి నివాలర్పించారు. నిరంతరం పేదబడుగు,బలహీనవర్గాలు, సంఘటిత,అసంఘటిత వర్గాలు, కూలీలు పట్ల ఆలోచిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ,ఆయా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాలు తలొగ్గేలా ఉద్యమ పోరాటాలను నిర్వహించిన నాయకునిగా ఆయన సేవలను గుర్తుచేసారు. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో మందా సైదులు,పాపినేనిరామనర్సయ్య,ఫణీంద్రకుమారి, పడకంటిమురళి ,వద్రానపుమధు,పల్లికంటివిల్సన్,చేగొండివెంకాయమ్మ, ఊట్ల శంకర్‌రావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

బోనకల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రపంచ కమ్యూనిస్టు దేశాలకు, పేదలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల భవనంలో సీతారాం ఏచూరి సంతాప



సభను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి అకాల మరణం భారత దేశానికే కాక ప్రపంచ కమ్యూనిస్టు దేశాలకు తీరని నష్టదాయకమని అన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు దేశాలతో మంచి సన్నిహిత సంబంధాలు కలిగిన కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి అని అన్నారు. తన వాగ్దాటితో రాజ్యసభలో ప్రజా సమస్యలను లేవనెత్తారన్నారు. పేదలకు ప్రస్తుతం ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకం తీసుకు రావడంలో సీతారాం ఏచూరి ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో సిపిఎం విస్తరణకు సీతారాం ఏచూరి ఎ నలేని కృషి చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలు వేగంగా అమలు జరుగుతున్న ఈ సమయంలో సీతారాం ఏచూరి మరణం దేశప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొప్ప కొరవి వీరభద్రం, కొమ్మినేని నాగేశ్వరరావు, ఉప్పర శ్రీను, చిట్టుమోదు నాగేశ్వరరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, మచ్చ గురవయ్య, కొంగర భూషయ్య, బూర్గుల అప్పాచారి, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

జూలూరుపాడు, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:

మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు రెండు రోజుల పాటు జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పాఠశాల క్రీడా పోటీల్లో జూలూరుపాడు, పాపకొల్లు, కాకర్ల పడమట నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు జూలూరుపాడు కేజీబీవీ, సెయింట్ ఆంటోనీ పాఠశాల, పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం క్రీడా పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ స్వాతిబిందు, బహుమతులు, ఆహార వసతులు ఏర్పాటు చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల ప్రసాద్‌రావు, మినరల్ వాటర్, ప్లేట్లు, గ్లాసులు వితరణ చేసిన వేముల గురునాథం అఖిల్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి తహసీల్దార్ స్వాతిబిందు మాట్లాడారు. విద్యార్థులు క్రమవిక్షణ కలిగి ఉండాలని కోరారు. దీంతోపాటు క్రీడా స్ఫూర్తిని కూడా అలవర్చుకోవాలని అన్నారు. క్రీడలు దేహదారుధ్యం, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే తమకు ఇష్టమైన క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను సాధించడం వల్ల గురువులతో పాటు తల్లిదండ్రులకు కూడా మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత పెండ్యాల ప్రసాద్‌రావు, హెచ్ఎం లక్ష్మి నర్సయ్య, మీరా సాహెబ్, సంజీవరావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# వినాయక పూజలో పాల్గొనాలని ఎస్పీకి ఆహ్వానం

రుద్రంపూర్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ గోఫ్ ఏరియాలో ఉన్న వినాయక మంటపంలో జరిగే నవరాత్రి పూజల్లో పాల్గొనాలని కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ



రోహిత్‌రాజుకు ఆహ్వానం పలికారు. ఖచ్చితంగా తాను పూజలో పాల్గొంటానని ఎస్పీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసంపల్లి వినయ్, విజయ్, శంకు వార్, దేవరపల్లి వంశీ, దేవులపల్లి మల్లేష్ తంగెళ్ల గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగులకు బస్ పాస్‌ల శిబిరం.

టేకులపల్లి ,ప్రభాతవార్త సెప్టెంబర్13:

నేడు కోయగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో దివ్యాంగుల బస్ పాసుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీపో మేనేజర్ దేవేంద్ర గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం పంచాయతీ పరిధిలో అర్హులైన దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ కార్యక్రమం కోయగూడెం పంచాయతీ కార్యలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ బస్‌పాస్‌ల ద్వారా తెలంగాణ రాష్ట్ర మొత్తం ఆర్టీసీ బస్ సర్వీసుల్లో డీలక్స్, ఎక్స్‌ప్రెస్, బస్సులలో 50శాతం చార్జీ రాయితీతో రాష్ట్ర మొత్తం తిరగవచ్చని అని తెలిపారు.అర్హులైన దివ్యాంగులు సదరం, ఆధార్ ధ్రువపత్రాలను జిరాక్స్‌లు, ఒక ఫోటో ,ఆన్లైన్ చార్జీల కోసం 50 రూపాయలు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

# బాలికలు 1098పై అవగాహన కలిగి ఉండాలి

టేకులపల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 13:

ప్రస్తుత కాలంలో బాలికలతో 1098 టోల్ ఫ్రీ కి అత్యవసర సమయంలో కాల్ చేయాలని అవగాహన కలిగి ఉండాలని ఐసీపీఎస్ రాజు అన్నారు. శుక్రవారం బద్దుతండా గ్రామంలో అంగన్వాడీ సెక్టార్ టేకులపల్లి సూపర్వైజర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఐసీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఐసీపీఎస్ ప్రతినిధులు రాజు సారికలు మాట్లాడుతూ...18 సంవత్సరాలు లోపు బాలికలు ప్రస్తుత కాలంలో జరుగుతున్న బాల్య వివాహాలు,అక్రమా రవాణా విపర్కర పరిస్థితుల్లో బాలికలు 1098 కాల్ చేసి తమని తాము రక్షించుకోనేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అనురాధ, విజయ, టీచర్లు సునిత, రాంబాయి,పాల్గొన్నారు.



# అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న 'వైరానది ఇసుక'

**- అర్ధరాత్రి వేళల్లో ఇష్టారీతిన తోలకాలు**
**- 'అక్రమా'నికి అండగా మారుతున్న నాయకులు**
**- ప్రభుత్వ పనులు,భవననిర్మాణాల పేరుతో దందా**
**-'ట్రిప్‌లటిప్'ల కోసం నైట్‌బీట్‌లు చేస్తున్న ఖాకీలు**
**- విధులను విస్మరించి చోద్యంచూస్తున్న యంత్రాంగం**

**ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు నదులకు వచ్చిచేరిన ఇసుక అక్రమార్కులకు తిరిగి వరంగా మారింది. ప్రభుత్వ అభివృద్ధి పనులతో పాటు ప్రయివేటు భవనాల నిర్మాణాలకు పగలకా, రాత్రనకా వంతుల వారిగా కొనసాగుతున్న అక్రమతరలింపులకు ఒకరిద్దరు అధికారపార్టీ నాయకులు వారి చెప్పుచేతల్లో ఉన్న అధికారులు అండగా మారారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండిపెట్టేలా కొనసాగుతున్న ఈవ్యవహారం గత ప్రభుత్వహాయాంలో బిఆర్ఎస్ నాయకుని అండదండలతో కొనసాగిన మాఫియాదందాను ప్రస్ఫుటం చేస్తున్నాయనడంలో అతిశయోక్తిలేదు...రాత్రి 11దాటిందంటే పెట్రోలింగ్ విధులలో కొనసాగే పోలీస్‌సిబ్బంది అక్రమార్కులు ఇస్తున్న తాయిలాలకు సలాం కొడుతూ రాజమార్గంలో తోలకాలు చేసుకునేందుకు తోడ్పడుతుండడం ఖాకీల పనితీరుకు అద్దంపడుతోంది....**

**మధిర, ప్రభాతవార్త**

అడ్డు అదుపులేకుండా అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలించేందుకు మాఫియాగా మారిన కొందరు చేస్తున్న ఆగడాలు ఆగేలా లేకుండా పోతున్న పరిస్థితి. సర్కిల్ పరిధిలో నిత్యం డేగకళ్ళలో పహారా కాస్తున్న పోలీసుల కళ్ళుగప్పి పెద్దఎత్తున వైరా,కట్టలేరు,మున్నేరు నదుల నుండి ప్రభుత్వ అభివృద్ధిపథకాలకు ఇసుకను తరలిస్తూ స్థానికంగా ముఠాలుగా ఏర్పడిన వ్యక్తులు అధికారులతో,రాజకీయప్రజాప్రతినిధులతో సమన్వయం ఏర్పర్చుకుని నెలవారి మామూళ్ళను చెల్లిస్తున్నామని, తమను ఆడ్డుకునే వారెవరంటూ విచ్చలవిడిగా రాత్రి వేళల్లో యధేచ్ఛగా ఈదందాను కొనసాగిస్తున్నారు. అంతరాష్ట్ర సరిహద్దు మీదుగా జరుగుతున్న అక్రమ రవాణా ఒకవైపు, స్థానిక ముఠాలు చేస్తున్న అక్రమరవాణా మరోవైపు రాత్రివేళల్లో ప్రజలకు కునుకులేకుండా చేస్తుండగా, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు గండివేస్తూ రోజువారి లక్షల రూపాయలను సొమ్ముచేసుకుంటున్న పరిస్థితులు నిత్యకృత్యంగా మారాయి. కంచేచేనుమేసిందన్న చందంగా అటు అక్రమదందాను నియంత్రించాల్సిన మైనింగ్,రెవెన్యూ,పోలీస్‌యంత్రాంగాలు ఎవరికి వారే తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. రాత్రి వేళల్లో ప్రత్యేకించి ఓముఠా కేవలం ఒకరిద్దరు ఉన్నతాధికారులను ప్రజాప్రతినిధుల ద్వారా మచ్చికచేసుకుని అక్రమదందాను కొనసాగిస్తుండడం గమనార్హం.

**టిప్‌ల కోసమే ఖాకీల పెట్రోలింగ్ :**

ఇదిలా ఉండగా రాత్రి 11గం.ల తరువాత మొదలయ్యే మాఫియా ఇసుకతోలకాలు తెల్లవారి4గం.లవరకు కొనసాగుతాయి. ఈసమయాల్లో పెట్రోలింగ్ చేసే కొంతమంది ఖాకీలు కేవలం అక్రమదారులు ఇచ్చే 'ట్రిప్‌టిప్'కోసం తమ విధినిర్వహణనే మరిచి రూట్‌మ్యాప్‌ను క్లియర్‌చేస్తుండడం సిగ్గుచేటుగా మారింది. కళ్ళముందే ట్రాక్టర్లు తిరుగుతున్నా ఎందుకు పట్టించుకోరని ప్రశ్నిస్తే 'ఇదో పెద్దఎత్తున జరుగుతున్న దందా ఎస్ఐ చెప్పినా ఇది ఆగదు మాకొచ్చే రూపాయి ఎందుకు వదులుకోవాలంటూ' ఓ ఖాకీ ఇచ్చిన సమాధానం పోలీసుల్లో లంచావతారాలను వెల్లడిచేస్తోంది. పగలు పదిట్రాక్టర్లు, రాత్రి12 ట్రాక్టర్లు తిరుగుతుండడం, ఇవన్నీ సిసికెమెరాల పర్యవేక్షణలో కొనసాగడం ఖాకీల పనితీరును చెపుతోంది.

**ఉదయం ఎడ్లబండ్లతో-రాత్రిళ్ళు ట్రాక్టర్లతో :**

అనుమతి లేకుండా నదులు, ఏటి నుండి ఇసుకను తరలించడం నేరం. ఇందుకు బిన్నంగా 15ఏళ్ల క్రితం కాంగ్రెస్‌ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు



అందుబాటులో ఉన్న సోర్స్ నుండి లబ్దిదారుడు ఇసుకను తెచ్చుకునేందుకు వీలుకల్పిస్తూ ఇచ్చిన మౌఖిక ఆదేశాలతో ఎడ్ల బండ్లతో వందలాదిగా ఇసుకను తరలిస్తున్న పరిస్థితి మధిర సర్కిల్‌లో నిత్యం కొనసాగుతున్న తంతు. ప్రయివేటు భవనాల నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు కూడా ఈబండ్లతో ఇసుకను తరలిస్తున్నా వీటిపై నియంత్రణ లేకపోవడం గుర్తించాల్సిన అంశం. ఈనేపధ్యంలో ఎడ్లబండ్లతో ఇసుకను తరలిస్తే లేని నేరం మేము రాత్రివేళల్లో ట్రాక్టర్లతో తరలిస్తే తప్పేంటని కొందరు అక్రమరవాణా దారులు ప్రశ్నిస్తుండడం పరిస్థితి ఏవిధంగా ఉందో చెప్పకనే చెపుతుంది. అక్రమతోలకాలతో మాఫియాను పెంచిపోషిస్తున్న యంత్రాంగాలు ఇకనైనా జవాబుదారీగా విధులు నిర్వహించాలని, ప్రభుత్వఖజానాకు నష్టం చేయకుండా సీనరేజ్ ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలు మాసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయి

**- రీజియన్, కంపెనీ, కోలిండియా స్థాయి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలి**
**- డబ్ల్యూపీఎస్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఏరియా ఎస్‌వోటు జీఎం



కోటిరెడ్డి అన్నారు. ఏరియాలో 2024-25 సంవత్సరానికి డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌లో భాగంగా స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనడం వల్ల ప్రతీ విషయంలోనూ పాజిటీవ్ థింకింగ్ పెరుగుతుందని, మన వ్యక్తిగత జీవితాలలో ఉననత స్థాయిలో ఉండటానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఇటువంటి ప్రమాదాలు తగిలించుకోకుండా పాల్గొనాలన్నారుర. క్రీడల్లో పాల్గొనే వారు కంపెనీ, రీజినల్, కోలిండియా స్థాయిలో కూడా పాల్గొని ఏరియాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీఎంవోఏఐ నుంచి ఉపేంద్రబాబు, డీజీఎం యోహాన్ తదితరలు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన కోదండరాం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**



ఖమ్మంలో జరిగిన ఘోరమైన మున్నేరు వరద ప్రవాహానికి గురైన బాధితులను తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం శుక్రవారం పర్యటించారు. ఖమ్మంలోని నయాబజార్ హైస్కూల్ ప్రాంతం, బొక్కలగడ్డ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలను పర్యటించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. తీవ్రమైన వరదల కారణంగా పూర్తిగా నష్టపోయామని, పిల్లల సర్టిఫికెటులన కూడా పూర్తిగా కోల్పోయామని కొంత మంది ఇల్లు కొట్టుకొని పోయి పూర్తిగా నిరాశ్రయులమాయ్యని అన్నారు. తమకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని కోదండరాం వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఆయన వెంట మల్లెల రామనాథం, బరగడి దేవదానం, పగడాల కరుణాకర్‌రెడ్డి, వల్లాల బరత్, మూల నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవ వేడుకలు

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

**ఖమ్మం కల్చరల్,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు బులియన్ మర్చంట్స్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. త్రిటౌన్ ఏరియాలోని సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఖమ్మం ఆసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3టౌన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ పూజల్లో పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో భాగంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం త్రిటౌన్ ఎస్‌హెచ్‌వో రమేష్‌గౌడ్, బందు సూర్యం, సతీష్, నరేష్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, గడ్డం శ్రీనివాస్, రమేష్, హరి, శ్రీనివాస్, మోహన్, జి.సత్యం, సుంకర వెంకట్, కూరపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- సిఐ ఉస్మాన్ షరీఫ్**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

వినాయాకచవితి సందర్భంగా సిపి సునీల్‌దత్ ఆదేశాలమేరకు రఘునాథ పాలెం మండలం వేదిక నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయా సభ్యులతో గణేష్ నిమజ్జనానికి తీసుకో వాల్సిన జాగ్రత్తలు వాటి నిర్వహణ తదితర అంశాలపై ఈ సందర్భంగా ఉద్దేశించి సిఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాటానికి పటిష్ఠబందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పటిష్ఠ బందోబస్తు చేపడుతున్నా మన్నారు. మండపాల నిర్వాహకులంతా ఫిట్‌నెస్ ఉన్న వాహనాలను మాత్రమే శోభాయాత్రకు వినియోగించాలన్నారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని నిర్దేశించిన విధంగా క్రమ పద్ధతిలో శోభాయాత్రలో పాల్గొనాలని పోలీస్ శాఖ సూచనలు పాటించాలని కోరారు. శోభాయాత్రలో డీజేలు, లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో తాహాశీల్దార్ లూథర్ ఫ్రాన్సిస్, ఎస్సై ప్రవీణ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం లక్ష రూపాయల విరాళం

**జిల్లా కలెక్టర్‌కు చెక్‌ను అందజేసిన రేషన్ డీలర్స్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



మున్నేరు వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం - నేను సేవా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షుడు బాణోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య, వెంకటరెడ్డి, బింధుమాధవి, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**గ్యారంటీ పథకాల అమలుపై స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**వరదల సమయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరు ప్రశంసనీయం**

**ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ఉదయం 10గంటలకు ఖమ్మం పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సోమవారం మధ్యాహ్నం నాటికి ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని, అనంతరం స్టాల్స్ సందర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలుకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని, అదే విధంగా ప్రతి జిల్లా అధికారి కార్యాలయం, గ్రామ పంచాయితీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

**– జిల్లా అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం –**

ఎన్నడూ లేని విధంగా జిల్లాలో భారీ స్థాయిలో వరదలు వచ్చినప్పటికి ఖమ్మం జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవలు అందించడంలో చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అతి భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో మన జిల్లా అధికారులు, సిబ్బంది మోకాలు లోతు నీటిలో సైతం ప్రజలకు సేవలు అందించారని, ప్రజలు కోపంతో ఉన్నప్పటికీ వరద సహాయక చర్యల్లో విసుగు చెందకుండా పాల్గొని, మళ్లీ సాధారణ జనజీవనం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని కలెక్టర్ కొనియాడారు. సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 5 వరకు జిల్లా అధికారులు, సిబ్బంది చేసిన కృషి చాలా అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వరదలతో మూడు అడుగుల లోతు బురద ఉన్న కాలనీలను, వీధులను, ఇండ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయడంలో మన సిబ్బంది సఫలీకృతమయ్యారని, వరదల వల్ల నష్టపోయిన వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయ, సహకారాలు వీలైనంత మేర అందించామని కలెక్టర్ తెలిపారు.

**– ఆపద కాలంలో ప్రజలకు విలువైన సేవలు అందించారు –**

ఆపద కాలంలో ప్రజలకు ఖమ్మం జిల్లా సిబ్బంది విలువైన సేవలు అందించారని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు, హోంగార్డ్ స్థాయి నుండి అధికారి స్థాయి వరకు ప్రతి ఒక్క అధికారి సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో పనిచేశారని, మానవతా దృక్పదంతో అధికారులు పనిచేశారని, వరదల వంటి విపత్కర సమయంలో కలిసికట్టుగా పనిచేసి విలువైన సేవలు అందించారని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఆర్వో ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 992మంది వరద బాధితుల గుర్తింపు

**-రూ.1.64కోట్లు బాదితుల ఖాతాల్లో జమ**

**మధిర, సెప్టెంబర్13 ప్రభాతవార్త**
ఇటీవలి తుఫాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలతో ఇబ్బందులు పడిన బాదితులకు ప్రభుత్వ పరిహారంగా రూ.1.64కోట్లను అందచేయడం జరిగిందని తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ షఫీఉల్లా,సిఐ డి.మధు,ఇతర అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మండలంలోని గ్రామాల పరిధిలో 450,మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్‌కాలనీ,ముస్లీంకాలనీలలో 542 నివాసగృహాలు వరదల ప్రభావానికి గురై దెబ్బతిన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిర్ధారించడం జరిగిందన్నారు. ఈమేరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.16500లను కుటుంబసభ్యుల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. అలాగే 1150మంది వరదబాదితులకు నిత్యావసర సరుకులు,దుప్పట్లను పంపిణీచేయడం జరిగిందని తెలిపారు.
గణేష్ నిమజ్జనం పై సమీక్ష : ఈనెల 16న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న గణేష్‌నిమజ్జనానికి సంబందించి చేపట్టవలసిన ముందస్తు చర్యలపై తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపకశాఖ, వైద్యఆరోగ్యశాఖ, విద్యుత్, పురపాలక, పంచాయితీ రాజ్‌శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందస్తుగా నిర్ధేశించిన విధంగా గణేష్‌మండపాల నిర్వాహకులు విగ్రహాలను నిమజ్జనానికి తరలించే క్రమంలో నిబంధనల మేరకు నడుచుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారయంత్రాంగం నిర్వహిస్తున్న చర్యలకు సహకరించి ప్రశాంతంగా కార్యక్రమాన్ని పూర్తిచేయాలని కోరారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించాలని నిర్ణయించారు.

# పంచాయతీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**వరద ప్రభావిత గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**సిసి చార్జీలు, పన్నుల వసూలు అంశాలపై రివ్యూ నిర్వహణ**

**పంచాయితీ విధులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
పంచాయతీ విధులను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, మండల పంచాయితీ అధికారులతో పంచాయతీ విధుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల వారీగా ఓటరు జాబితా రూపకల్పనపై వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను బదిలీ, రిలీవింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకుని, ప్రతి గ్రామంలో నూతన పంచాయితీ కార్యదర్శి విధులలో చేరిపోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు మండలాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, దోమలు రాకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టాలని పారిశుద్ధ్య నిర్వహణ పట్ల మండల పంచాయితీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు సకాలంలో అందేలా ఎప్పటికప్పుడు ఫాలో ఆప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సిసి చార్జీలు, ఇంటిపన్ను, ప్రాపర్టీ ట్యాక్స్ మొదలగు పన్నుల వసూళ్లు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు మొదలగు అంశాలను మండల స్థాయిలో ప్రత్యేకంగా సమీక్షించుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ బి.నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి ఆశా లత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, డిఎల్‌పిఓ రాంబాబు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, మండల పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రూ.937కే విద్యుత్ మీటరు

### మీటరు లేని పేదలు దరఖాస్తు చేసుకోండి

### ఏఈ కావ్య

పినపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని విద్యుత్ మీటర్లు లేని నిరుపేదలకు విద్యుత్ సంస్థ (టిఎస్ ఎన్‌పిడిసిఎల్) సువర్ణ అవకాశం కల్పిస్తోందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు జిఎస్‌టితో కలిపి రూ. 937కే గృహ విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలిపారు. ఈ సందర్భంగా పోట్లపల్లి పంచాయతీ పరిధిలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. విద్యుత్ మీటరు పొందే అవకాశం గురించి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోలెం కళ్యాణి గ్రామస్తులకు విద్యుత్ మీటర్ల దరఖాస్తుపై అవగాహన కల్పించారు. విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో కలియ తిరిగి ఇండ్లకు మీటరు లేని నిరుపేదలను గుర్తిస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించారు. 250 నుంచి 500 వాట్ల విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ సిబ్బందికి డబ్బులు చెల్లించి నేరుగా రశీదులు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగిందని ఏఈ కావ్య తెలిపారు. ఇప్పటి వరకు విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులకు ఈనెల 15తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజా పాలనలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవడం వలన గృహజ్యోతి పథకం పొందే అవకాశం ఉందని, నెల నుంచి వారికి సున్నా బిల్ల రానుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖాధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

### - అఖిలపక్ష పార్టీల నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :

భారతదేశం ఒక మేధావిని కోల్పోయిందని సీతారాం ఏచూరి మరణం వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరలిలోటని మణుగూరు మండల అఖిలపక్ష పార్టీల నాయకులు అన్నారు. మణుగూరు పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో సీతారాం ఏచూరి ప్రత్యేక స్థానం పొందారని, ఆయన దూరదృష్టిగల నాయకుడని కొనియాడారు. భవిష్యత్తు రాజకీయ నాయకులకు కామ్రేడ్ ఏచూరి జీవితం రోల్‌మోడల్‌గా కొనసాగుతుందని అన్నారు. తొలుత ఆయన జీవితచరిత్రను వివరిస్తూ విద్యార్థి ఉద్యోమం నుంచి సీపీఎం ఆలిండియా ప్రధాన కార్యదర్శి వరకు ఆయన ఉద్యమ ప్రస్థానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు కొడిశాల రాములు, నెల్లూరు నాగేశ్వరరావు, వాసిరెడ్డి చలపతిరావు, దుర్గ్యాల సుధాకర్, పీర్నాకి నవీన్, సాయిని వెంకటేశ్వరరావు, బచ్చల భారతి, డి.లెనిన్‌బాబు, సత్రపల్లి సాంబశివరావు, టీవీఎంవీ ప్రసాద్, మాచారపు లక్ష్మణరావు, పిట్టల నాగమణి, కూచిపూడి బాబు, చిట్టి మల్లేష్, పద్మ, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవిజయవిఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

### - మండలంలో అన్నదాన

### కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :



మణుగూరు మండలంలో వినాయకచవితి నవరాత్రుల్లో భాగంగా శ్రీవిజయవిఘ్నేశ్వరునికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరున్ని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రక్యావర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, తహశీల్దార్ రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఉత్సవకమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయం

### - లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి

### - మణుగూరులో 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :




మణుగూరు మండలం, మున్సిపాలిటీలోని వరదబాధితులకు మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎన్.సత్యప్రకాష్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలవారికి రూ.2వేల విలువగల నిత్యావసర సరుకులను క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో మణుగూరు లయన్స్‌క్లబ్ సేవలు అమోఘమని అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వరదబాధితులను ఆదుకోవడం అభినందనీయమని, మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పి.గోపాల్‌రెడ్డి, ఎ.కోటేశ్వరరావు, డాక్టర్ బాలయ్య, కాపా మురళీకృష్ణ, సీహెచ్‌వీ శివప్రసాద్, తీగల మోహన్‌రావు, సోమిరెడ్డి, కేవీపీ ప్రసాద్, శివశంకర్, మురళీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వసుంధరాదేవి, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, కముజు చంద్రమౌళి, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, చింతపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

### - పినపాక ఎమ్మెల్యే పాయంకు బెస్తగూడెం వాసుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :



మణుగూరు మండలంలోని అన్నారం, బెస్తగూడెం గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :



మండల కేంద్రంలోని సమితిసింగారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీడీపీవో జయలక్ష్మి ప్రీస్కూల్, ఆరోగ్యలక్ష్మి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైమావతి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లంకమల్లారంలో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం లంకమల్లారం గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈహెల్త్‌క్యాంపులో డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, అరుణ్‌బాబు, విజయ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనింగ్ డీఈ,కరకగూడెం మండల ప్రత్యేక అధికారి దినేష్,మండల ఇంచార్జ్ ఎంపీడీవో కుమర్ శుక్రవారం ఆకస్మి తనిఖీకంగా చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పనితీరును,ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పదో తరగతిలోకి వెళ్లి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలు అత్యంత పరిశుభ్రంగా వండి వడ్డించాలని వంట మనుషులకు సూచించారు. విద్యార్థులకు అందించే కూరగాయలు బియ్యం నాణ్యతను పరిశీలించారు.

## గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

పినపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి ఉత్సవ వేడుకల్లో పాల్గొని శ్రీవిఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు సంతోష్, ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు, వర్తక సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాబితాలో తప్పులు సరి చేసుకునే అవకాశం

### ఎంపిడిఓ రామకృష్ణ

పినపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో మొత్తం 202 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితా ముసాయిదాను ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించామని ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024కి సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన గ్రామ పంచాయతీల్లో ఓటర్లు తమ ఓటరు కార్డులో ఏమైనా తప్పులు ఉంటే ఆయా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్యశాల కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట, మణుగూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని గుత్తేదారు హామీ ఇచ్చినట్లు ఇఫ్టూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు



మధుసుదన్‌రెడ్డి, యాకూబ్‌షావలి అన్నారు. శుక్రవారం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాల్సి న ఈఎస్ఐ, పీఎఫ్, పెండింగ్ వేతాల సమస్యలను పరిష్కరించాలని డీసీహెచ్ఎస్ రవిబాబును నాయకులు కలిశారు. ఈ మేరకు డీహెచ్ఎస్ వెంటనే గుత్తేదారును పిలిపించి నాయకులతో చర్చలు జరిపించారు. స్పందించిన గుత్తేదారు నెల రోజుల్లో ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతే కాకుండా వేతనాలకు సంబందించి కలెక్టర్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ చర్చల్లో పి.సతీష్; కోశ్యాధికారి గేనెల రమేశ్, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు , కాంట్రాక్టర్ గుణసాగర్ పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గణేష్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె.గణేష్ ఎన్నికయ్యారు. పీడీఎస్‌యూ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో 9 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు పీడీఎస యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ నూతన కమిటీని ప్రకటి ంచారు. జిల్లా అధ్యక్షురాలిగా కె.సి ందు, ప్రధానకార్యదర్శిగా జె.గణేష్, కార్యవర్గ సభ్యులుగా పవన్, వివెక్, ప్రశాంతి ఇల్లెందు నుంచి ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఈ కౌన్సిల్ సమా వేశంలో విద్యారంగ సమస్య లపై తీర్మాణాలను, భవిష్యత్ కార్యదరణలను రూపొందించినట్లు తెలిపారు.



## కౌషిక్‌రెడ్డి ఇండిపై దాడి హేయమైన చర్య

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడిచేయడం హేయమైన చర్య అని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాల్సి న సమయమని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఈ మేరకు కౌషిక్‌రెడ్డి ఇంటిపై దాడి హరీశ్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ కొత్తబస్టాండ్ సెంటర్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్లబ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ఎమ్మెల్యేలపైనే ఇంటిపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కౌషిక్‌రెడ్డి దాడికి వ్యతిరేకంగా అయనకు అండగా నిలిచిన హరీష్‌రావును సైతం అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం దాడుటు జరిపించడం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నాల్సి న పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## వరసిద్ధి వినాయకుడి పూజల్లో న్యాయమూర్తి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన



వరసిద్ధి వినాయకుడి మండపాలల్లో కొలువుదీరిన స్వామివారికి నిత్యం ప్రత్యేక పూజాకార్యక్రమాలను భక్తులు నిర్వహిస్తున్నారు. అంతే కాదు మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు అన్నదానం రూపంలో అందిస్తున్నారు. ఈ క్రమంలో



పట్టణంలోని కోర్టు ఏరియా సమీపంలోని వినాయక మండపం వద్ద జరిగిన పూజాకార్యక్రమం అన్నదాన కార్యక్రమంలో ఇల్లెందు కోర్టు న్యాయమూరి కీర్తి చంద్రిక రెడ్డి ముందుగా పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు న్యాయమూర్తి కీర్తిచంద్రిక రెడ్డిని పూలమాలలు, వాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కోరం సురేందర్, ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి కార్మికలోకానికి తీరని లోటు

ఇల్లెందు, ప్రభాతవార్త:
అఖిల భారత సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ పక్షనేత,



బడుగు బలహీన, కార్మిక, కర్షక నేత ఏచూరి సీతారం మృతి తీరని లోటని సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నభి అన్నారు. శుక్రవారం బిల్డింగ్ వర్కర్స్ అడ్డావద్ద సీతారాం ఏచూరి సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసందని అన్నారు. విద్యార్థి నేతగా తన రాజకీయ ఆరంగేట్రం చేసి అంచెలంచెలుగా తన దైన శైలిలో తనలోని మేథాశక్తి, రాజకీయ చతురతతో సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎది గారని అన్నారు. ఆయన ఆయయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని అన్నారు. రాజకీయంగా ఎన్నో పరిశోధనలు చేసిన ఆయన తన మం ణానంతరం తన భౌతిక కాయాన్ని సైతం వైద్య విద్యార్థుల పరిశోధనకు ఇవ్వాలని కుటుంబ సభ్యులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు




## సీతారం ఏచూరి మరణం దేశానికి కమ్యూనిస్ట్ ఉద్యామానికి తీరనిలోటు

**మూడు రోజులు మండల గ్రామాల్లో సంతాప సభలకు పార్టీ పిలుపు**

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:
సీపీఎం జాతీయ కార్యదర్శి , మాజీ ఎంపీ సీతారం ఏచూరి మరణం దేశానికి, కమ్యూనిస్ట్ ఉద్యామానికి తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమీటి సభ్యులు కడుదుల



వీరన్న అన్నారు.శుక్రవారం సీపీఎం మండల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో సీతారం ఏచూరికి ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ..దేశ రాజకియాల్లో కీలక పాత్ర పోషించిన ఏచూరి విప్లవం కోసం, దేశ సమైక్యత కోసం అహర్నిశలు కృషి చేశాడనితెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ ఉద్యమాకారులతో సంబందాల కలిగిన నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమీటి సభ్యులు పూనెం స్వామి, కుంబ రమేశ్, పూనెం చంద్రశేఖర్ దనసరి వీరాస్వామి,పాయం వెంకన్న పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఏహెచ్ ఆర్ఏ జీఓను విడుదల చేయాలి

**టీఎస్‌టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్**

టేకులపల్లి,ప్రభాతవార్త సెప్టెంబర్ 13:
ఏజెన్సీలో ఏహెచ్ ఆర్ఏ జీఓను విడుదల చేయాలని టీఎస్‌టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కుంటల్ల,హనుమతండా,మంగళితండా పాఠశాలలను సందర్శించి ఉపాధ్య యుల సమస్యలను తెలుసుకున్నారు.పీఆర్‌సీ కమిషన్ ఏజెన్సీలో మారు మూల గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యయులకు ఇవ్వాలని సూచించిన ఏహెచ్ ఆర్ఏ జీవోను నేటికి విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు.ఏ హెచ్ ఆర్ఏ జీవోను వెంటనే విడుదల చేయాలని అన్నారు.జీవో నెం:3 తిరిగి అమలు చేయాలని , ఏజెన్సీలో అభ్యర్థులకు ప్రత్యేక డీఎస్‌సీ నిర్వహించాలని అన్నారు .సీపీఎస్‌ను రద్దు చేసీ ఓపీఎస్‌ను అమలు చేశాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బన్సి లాల్ , రాంజీ, జైల్‌సింగ్, రమేశ్, సుశీల, మండల అధ్యక్షులు పుల్‌సింగ్ పాల్గొన్నారు.



## పట్టణంలో నేడు విద్యాత్తు సంఘరాకు అంతరాయం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలో నేడు 14వ తేదీ శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు విద్యాత్తు శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని సివిల్ లైన్ సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మత్తులను చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో బాగంగా సత్యనారాయణపురం, రైటర్ బస్తీ, బొల్లి నగర్, 21ఫిట్, 24 ఏరియా, సబ్‌జైల్, రాజీవ్‌నగర్, కొత్తబస్టాండ్, యన్‌జీఎఎస్‌కాలనీ, ఎల్‌బియస్ నగర్, ఎల్లన్న గ్రౌండ్, బుగ్గవాగు రైస్ మిల్ ఏరియాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలిని విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీల్లో ఓటరు జాబితా

దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలోని పంచాయతీ



కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాను నోటీస్ బోర్డులలో ఉంచడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. శు క్రవారం మండలంలోని 31 గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ఎంపిడిఓ కార్యాలయంలో జాబితాను ప్రచురించడం జరిగిందని ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు లిఖిత పూర్వకంగా తెలపాలని ఎంపిడిఓ సూచించారు.

## దమ్మపేటలో సీతారాం ఏచూరి సంతాప సభ

దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
మండల కేంద్రం దమ్మపేట సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏచూరి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ మతోన్మాదం పెచ్చురిల్లుతున్న ఈ తరుణంలో ఏచూరి మృతిచెందడం దేశానికి తీరనిలోటని, సిపిఎం పార్టీకి తీరని నష్టమని అన్నారు. 24రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఆయన మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యునిగా పార్లమెంట్‌లో ఆయన చేసిన ఉపాన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆర్థిక రంగాన్ని విశ్లేషించడంలో ఆయనను మించిన వారు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, యంద్రాతి అప్పారావు, దొడ్డ లక్ష్మినారాయణ, ధర్మయ్య, రావుల శోభన్‌బాబు, కొప్పుల శ్రీనివాసరావు, సూర్యనారాయణ, చీకటి లక్ష్మినారాయణ, రామ్‌మోహన్‌రావు, ఎస్‌కె నబీ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి నివాళి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి, సీతారాం ఏచూరికి నాయకులు నివాళులు అర్పించారు. శుక్రవారం కార్యాలయంలో ఏచూరి సంతాప సభ మల్లగిరి గంగరాజు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి బి చిరంజీవి మాట్లాడుతూ బాల్యం నుండే ప్రజా సేవకు అంకితమై చివరికి తన భౌతిక దేహాన్ని సైతం భవిష్యత్ వైద్యులు ప్రయోజనార్ధం వైద్యకళాశాలకు అంకితం చేసిన అభినవ మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు ఏచూరి అని అన్నారు. ఏచూరి పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరావు, ఏసు, మురళి తదితరులు పాల్గొన్నారు.



## చౌదరి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
దమ్మపేట సమీప మల్లారం కాలనీకి చెందిన సిద్దేశ్వరరావు జాండిస్, లివర్ ఇన్‌ఫెక్షన్‌తో హైదరాబాద్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.



కాగా అతని వైద్యం నిమిత్తం శుక్రవారం దమ్మపేట మండల చౌదరి వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు పోతినేని వెంకటరావు ఆధ్వర్యంలో సిద్దేశ్వరరావు బంధువులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పినికిపాటి కృష్ణయ్య, ట్రెజరర్ ఎలమర్తి కిషోర్ కుమార్, గద్దిపాటి సత్యం, పారుపల్లి వీరభద్రరావు, గొల్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు:**
డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న సిద్దేశ్వరరావు నిరుపేద కుటుంబం కావడంతో ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. జాండిస్, లివర్ ఇన్ఫెక్షన్‌తో హైదరాబాద్ ఎల్‌బినగర్ సమీపంలో గల వెల్నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్యం నిమిత్తం రూ. 3లక్షలు ఖర్చుఅవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడం వైద్యం చేయించుకునే స్తోమత లేక పోవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు 7569518352, 8179183912 నెంబర్‌లకు సంప్రదించి సహాయం చేయాలని కోరారు.

## కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన మాజీ ఎంపిపి జల్లిపల్లి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లలో లేనటువంటి పాలనను ఇప్పుడు చూస్తున్నాం



అని బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని విమర్శలు చేసినా మాటలతో సమాధానం చెప్పి అభివృద్ధి చేసామే తప్ప ఇలా గుండాగిరి చేయలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శాసనసభ్యులకే రక్షణ కరువైందని ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. అయినా పార్టీ మారలేదని చెప్పిన అరె కపూడి గాంధీ ఇంటిమీద బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తానని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలలో తప్పేముందని అన్నారు. ఎమ్మెల్యేను ఇంటినుండి బయటకు రాకుండా అరెస్టుచేయడం, హరీష్‌రావుని అరెస్టు చేయడం, ఆయన వైద్యశాలకు వెళ్ళకుండా హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు.

## సిఎంఆర్ఎఫ్ బిల్స్ అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి పలువురు సిఎంఆర్ఎఫ్ కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తాము చేపించుకున్న చికిత్సకు సంబంధించిన మెడికల్ బిల్స్‌ను అందజేశారు. కాగా సదరు బిల్స్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియేట్‌లో సంబంధిత అధికారికి దాదాపు 250 మందికి చెందిన బిల్స్‌ను ఎమ్మెల్యే జారె అందజేయడం జరిగింది.






## చంద్రుపట్ల అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవాలు

కల్లూరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త)
కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయితీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ నిర్మల జ్యోతి



హాజరై మాట్లాడుతూ గర్భిణీలు తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని, రక్తహీనత సమస్యలు ఉండవని, సుఖ ప్రసవం అవుతారని అన్నారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీమంతాలు, చీర, సారె, పువ్వులు, గాజులు, చలిమిడి మిఠాయిలతో గర్భిణీలో ఒడి నింపే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సుజాత, సంధ్యారాణి, సత్యవతి, వెంకటమ్మ, కార్యదర్శి లక్ష్మణరావు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ హరీష్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, పద్మ, మంగ, మణి, కృష్ణవేణి, యశోద, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి పూజల్లో పాల్గొన్న ఏసిపి, రూరల్ సీఐ

కల్లూరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త)
కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి పూజా కార్యక్రమంలో శుక్రవారం కల్లూరు ఏసిపి రఘు, రూరల్ సిఐ ముత్తులింగయ్యలతో పాటు పలువురు ప్రముఖులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా, శాంతియుతంగా ముందుకు వెళ్ళాలంటే దేవుని ధ్యానము, దేవుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మర్సకట్ల బాలరాజు, కల్లూరు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నమరాజు, కాంగ్రెస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, అర్చకులు శర్మ, ఉత్సవ కమిటి సభ్యులు నర్సిరెడ్డి, గోపి, రాము, శ్రీకాంత్‌రెడ్డిలతో పాటు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి, సిఐలను గ్రామస్థులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## నేడు విద్యుత్ అంతారాయం..

టేకులపల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 13
టేకులపల్లి మండలంలోని టేకులపల్లి, గోల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని టేకులపల్లి,గోల్లపల్లి ఏఈలు హట్కార్ దేవా,కన్నయ్యలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.నేడు రెండవ శనివారంలో భాగంగా ఉదయం 9:00గంటల నుంచి మధ్యాహ్నం 11:00 వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా అంతరాయం ఉంటుందని అన్నారు.మండలంలోని రైతులు, వినియో గదారులు గమనించగలరని కోరారు.

## వినాయక మండపంలో కుంకుమ పూజలు

**కారేపలి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త :**
వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన నవరాత్రి వినాయక



మండపాలలో కుంకుమ పూజలఉ నిర్వహి శుక్రవారం కారేపల్లి గ్రామంలోని బీసీ కాలనీ, అంబేద్కర్ సెంటర్లలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మహిళల చేత సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. కాగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, విరివిగా నిర్వహించారు. ఉదయం నుంచి వినాయక మండపాలలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, విరివిగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాగా పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో వినాయక మండపం వద్ద భజన నిర్వహించారు.

## కొబ్బరికాయల వేలం దక్కించుకున్న లకావత్ గోపీనాథ్.

**కారేపల్లి, సెప్టెంబర్ 13,, (ప్రభాతవార్త :**
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ వారి దేవస్థానం నందు దసరా నవరాత్రుల సందర్భంగా



జరిగే జాతరకు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు, పులి హెూర లైసెన్స్ హక్కులు పొందుటకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు జాతరలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనే లైసెన్స్ హక్కులు ఉసిరికాయల పల్లి గ్రామానికి చెందిన లకావత్ గోపీనాథ్ రూ 4,76,000 దక్కించుకున్నారు. తగినంత పాట రానందున లడ్డు, పులి హెూర పాటను ఈనెల 24వ తారీఖు కు వాయిదా వేశామని వివో కొండ కొంది వేణుగోపాలాచార్యులు తెలిపారు. దేవాదాయ శాఖ ఖమ్మం డివిజనల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు పరస లలిత సాయి, పగడాల మోహనకృష్ణ పాల్గొన్నారు.

## విగ్రహ దాతను సన్మానించిన టి పి సిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

**కారేపల్లి,సెప్టెంబర్ 13,, (ప్రభాతవార్త :**
సింగరేణి మండలం మాణిక్యారంలో బొడ్రాయి సెంటర్, బీసీ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు, అన్నదానానికి అదే గ్రామానికి చెందిన స్వర్గీయ కుంచారపు రంగయ్య జ్ఞాపకార్థం వారికి కుమారులు, కుంచారపు సోదరులు, కుంచారపు జగన్నాథం, సత్యం, శ్రీను, రవిలు 90 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల రంగయ్య పెద్ద కుమారుడైన కుంచారపు జగన్నాథం కు శుక్రవారం శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం విరాళం అందజేసిన కుంచారపు సోదరులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరుకున్న కళాశాల భవనాల పరిశీలన

### ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్

**కారేపల్లి,సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త :**
కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిధిలావస్థకు చేరుకున్నదని, దీంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్న దృష్టా



కళాశాల భవనాలు మరమ్మత్తులు, ఆధునికీకరణకై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం రహదారులు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ రమేష్ కళాశాలను పరిశీలించారు మండల తాసిల్దార్



నివేదిక కనుగుణంగా భవనాల స్థితిగతులు ఎలా ఉన్నాయనేది స్వయంగా పరిశీలించారు అదేవిధంగా మరమ్మతులు చేపట్టాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి నిధులనుంజూరుకై ఇటీవల వైరా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు చేసిన అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రజాప్రతినిధుల ఈశా శాలలో స్లాబు, గదుల గోడలు, ప్రయోగశాలలు, చూసి నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కళాశాల ఇన్చార్జ్ శ్రీమతి పి సుధారాణి వర్క్ ఇన్స్పెక్టర్లు అధ్యాపక బృందము పాల్గొన్నారు.

## జైభీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### ప్రారంభించిన ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

**వైరా, సెప్టెంబర్13,(ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు గుట్టల బజార్ నందు వినాయక చవితి సందర్భంగా జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం జైభీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ అంతా కలిసి వినాయక నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, దాంతో పాటుగానే వినాయకుడి నిమజ్జనం కార్యక్రమానికి పోలీస్ వారు చేపట్టిన నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కాకాటి నర్సింహారావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, పమ్మి దాసు, కాకాటి వినోద్, పమ్మి రామకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు, చిన్న నాగరాజు, కాంతారావు, ఉపేందర్, పమ్మి శేషు, దానియేలు, సాయి, కుక్కల నాగభూషణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## కమ్యూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి ఘన నివాళి

**కొణిజర్ల, ,సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త :**
కమ్యూనిస్టు యోధుడు సిపిఎం పార్టీ జాతియ ప్రధాన కార్యదర్శి అపర మేధావి ప్రపంచ గుర్తింపు పొందిన ప్రజా ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీ సీతారం ఏచూరి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మరణించడం జరిగిన సంగతి తెలిసినదే. కామ్రేడ్ ఏచూరి మృతికి శనివారం కొనిజర్ల



సిపిఎం పార్టీ కార్యాలయంలో సంతాప సభను పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏచూరి గారి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామేచూరి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ చిన్న వయసులోనే పార్టీ లో పెద్ద నాయకుడుగా గుర్తింపు పొందిన వ్యక్తి ఆయన ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన నాయకుడు ఆయన మరణం భారతదేశానికి కమ్యూనిస్టు ఉద్యమానికి చాలా తీరని లోటు కమ్యూనిస్టు శ్రేణులు ఏమాత్రం కూడా ధైర్యం జరగకుండా ఏచూరి గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనము ఆయనకిచ్చే నిజమైన గొప్ప నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోత్కూరు వెంకటేశ్వరావు పార్టీ మండల కమిటీ సభ్యులు దొడ్డపునేని కృష్ణార్జునరావ్ అన్నారపు వెంకటేశ్వర్లు చల్లా నారాయణ తాత వెంకయ్య కూచిపూడి అప్పారావు గండమల సుధాకర్ జెట్టి నాగయ్య తదితరులు నివాళులర్పించారు.చీ

## యాస తిరుపతమ్మకు ఘన నివాళి

**కొణిజర్ల, సెప్టెంబర్ 13,, (ప్రభాతవార్త :**
మండల పరిధిలో తనికెళ్ల గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి యాస మునేశ్వరరావు మాతృమూర్తి 93 ఏండ్ల తిరుపతమ్మ గురువారం సాయంత్రం మృతి చెందారు ఆమె మృతి చెందారని తెలిసిన వెంటనే మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు బండి లక్ష్మీ నారాయణ, గోపి శెట్టి వెంకటేశ్వర్లు, గడల సీతారామయ్య, ఆకుల సురేష్ కుమార్, ఆకుతోట శంకర్ రావు తదితరులు తనికెళ్లకు వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించారు తిరుపతమ్మ పార్థివదేహం పూలు జల్లి ఘనంగా నివాళులర్పించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు ఈ సందర్భంగా గాంధీ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు సీతారామయ్యలు తిరుపతమ్మ కుమారులు మునేశ్వరరావు, రాము, శ్రీనులను పరామర్శించారు, ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# గర్భిణీలు, బాలింతలకు పోష్టికాహారం అందించండి

### పోషణ అభియాన్‌లో సిడిపివో కనకదుర్గ

*సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోష్టికాహార పదార్ధాలను అందించాలని సత్తుపల్లి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి ఎన్.కనకదుర్గ ఆయా కేంద్రాల టీచర్లుకు సూచించారు. సత్తుపల్లి ఐసిడిఎస్



సర్కిల్ సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌టిఆర్‌నగర్ హైస్కూల్లో సత్తుపల్లి సర్కిల్ స్ధాయిలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపివో కనకదుర్గ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ మాస కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూపర్ వైజర్లకు టీచర్లకు సూచించారు. కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలకు, చిన్నారి పిల్లలకు ప్రభుత్వం అందిస్తునటువంటి పోషకాహార పదార్ధాలైన కోడిగుడ్లు, బాలామృతం, ప్రతిరోజు అందించే బోజనం తదితర బలమైన ఆహార పదార్ధాలను తల్లులకు, పిల్లలకు అందించాలని కనకదుర్గ సూచించారు. అనంతరం గ్రామంలో పోషణ అభియాన్ మాసం సందర్భంగా ర్యాలీలు నిర్వహించి తల్లులు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెడ్‌మాస్టరు, తల్లులు, పిల్లలు హాజరైన వారిలో ఉన్నారు.

# వరద బాధితులక్లు విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే

### సత్తుపల్లిలో వ్యాపార సంస్థలతో విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

తుఫాన్ ప్రభావం మూలంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత వారం రోజుల పాటు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల ప్రభావంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని వరదల్లో చిక్కుకుని ఇబ్బందులుపడ్డ వరద బాధితులను ఆదుకునేందుకు మానవతదృక్పదంతో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ల ఆధ్వర్యంలో సత్తుపల్లిలో గత రెండు రోజుల నుంచి బాధితుల సహాయార్ధం విరాళాలు సేకరిస్తున్నారు. వరద ప్రభావం మూలంగా ఖమ్మం పట్టణంలో పలు ప్రాంతాల్లో వరదలు చేరి నానా అవస్థలు పడుతున్న ఖమ్మం ప్రజలకు తమ వంతు చేయూతనిచ్చేందుకు గాను సత్తుపల్లి పట్టణంలో వ్యాపార దుకాణాలు, పండ్ల కొట్లు, కూరగాయల షాపులు, వివిధ రకాల వ్యాపార సంస్థలు షాపు టు షాపు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి గురు, శుక్రవారాలు సేకరించడం జరిగింది. పట్టణంలో వ్యాపార దుకాణాల దగ్గర పలువురు దగ్గర సేకరించిన విరాళాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయనిధికి అందించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి తెలిపారు. ఈ విరాళాల సేకరణలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సృజలారాణి, ఏఎంసి చైర్మన్ ఆనంద్, సొసైటి ఉపాధ్యక్షులు చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమలపాక,పింగలి శ్యామియల్, ఐఎన్‌టియుసి సింగరేణి కొత్తగూడెం ఏరియా, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరికుల అప్పారావు, కౌన్సిలర్లు రాజమౌళాలి, రాంబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# తల్లాడలో ఓటర్ల జాబితా విడుదల

*తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు



సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాను పంచాయితీ ఈఓ ఎన్.కృష్ణారావు విడుదల చేశారు. మండల వ్యాప్తంగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి పర్యవేక్షణలో మండలంలోని 27 గ్రామ పంచాయితీలలో ఓటర్ల ముసాయిదా జాబితాను ఆవిష్కరించారు. తల్లాడలో కృష్ణారావు, పలువురు బీఎల్వోలు, రాజకీయ నాయకుల సమక్షంలో జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు దుప్పట్లు వితరణ

*తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు



ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లయన్స్ భవనం నందు క్లబ్ తరఫున ఖమ్మం వరద బాధితులు 150 మందికి దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎల్‌టి కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యులు గెల్లా శ్రీరామ్, కె. విశ్వేశ్వరరావు, దుర్గ నాగేశ్వరరావు, బి. జనా ర్ధన్‌రావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, తల్లాడ సభ్యులు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, నంబూరు కనకదుర్గా ప్రసాద్, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన మంజూరు చేయాలని మంత్రి పొంగులేటికి వినతి

*పెనుబల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గ్రామానికి వంతెన మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామం నుండి పెనుబల్లి మండల కేంద్రానికి రావడానికి వచ్చే రహదారి వర్షాలు పడితే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, రెండు దశాబ్దాలకు పైగా ఈ రహదారిలో ఉన్న పెద్దవాగుపై ఉన్న లో లెవెల్ వంతెన గట్టిగా వర్షం పడితేనే మండల కేంద్రానికి గంగదేవిపాడు గ్రామానికి రాకపోకలు ఉండవని, ఈ రహదారి నుండి తాళ్ళపెంట, బ్రహ్మలకుంట, కర్రాలపాడు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారని, వర్షాల వలన ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారని, పెద్దవాగు వద్ద వంతెన మంజూరు చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మాలోత్ రాధాకృష్ణ, గిరిజన సంఘాల నాయకులు హైద్రాబాద్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు.






# వీయం.బంజర్‌లో ఏచూరి సంతాప సభ

*పెనుబల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

సిపిఐ ఆల్ ఇండియా కార్యదర్శి ఏచూరి సీతారాం మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తూ సిపిఎం,



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్లో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ పేదల జీవన విధానాన్ని మార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదించి, ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు బీరెల్లి లాజరు, పౌర హక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసరావు, బిసి సెల్ నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, వంగా గిరిజాపతి, మిద్దే స్వామి, సండే సత్యం, నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బెజవాడ శేషసాయి పాల్గొన్నారు.

# తుమ్మలపల్లిలో పోషణ మాసోత్సవాలు

*పెనుబల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

తుమ్మలపల్లి పంచాయితీ పరిధిలోగల తుమ్మలపల్లి – 1, 2 అంగన్‌వాడీ సెంటర్లనందు శుక్రవారం పోషణమాసోత్స వాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సూపర్‌వైజర్ వి. అనురాధ ముఖ్య అతిధిగా హాజరై మిల్లెట్స్ వలన కలిగే ఆరోగ్యం గురించి ప్రీస్కూల్‌లో పిల్లల తల్లులకు, గర్భిణీ, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అక్ష రాభ్యాసాలు, అన్నప్రాశన, శ్రీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె. తిరుపతమ్మ, జే. పద్మ, ఏ. బిందు, పి.జయలక్ష్మి, టి. శ్రావణి, కె. పద్మ,ఎఎన్ఎం. ఎం. నాగమణి, ఏ. మంగతాయమ్మ, ఎడబ్ల్యూహెచ్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతిపట్ల నాయకుల సంతాపం

*కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఏచూరి సీతారాం మృతిపట్ల సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు మాట్లాడుతూ జనం మెచ్చిన, దేశం నచ్చిన మహోన్నత వ్యక్తి సీతారాం అని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నాయకులు తన్నీరు కృష్ణార్జున్‌రావు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలను ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ ఆయన సేవలను కొనియాడారు.

# అన్నదానం కార్యక్రమంను ప్రారంభించిన వెన్నపూసల

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చెన్నారం



గ్రామం నందు గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జరిగిన అన్నదానం కార్యక్రమంను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్న పూసల సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, చాగంటి నారాయణ, మానుకొండ వెంకటేశ్వరరావు, మస్తాన్, మంకెన వెంకటేశ్వరరావు, బాలాజీ, చింతనిప్పు సైదులు, కొక్కిరేణి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఉండి ఆదుకుంటాం

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
వరద బాధితులకు అండగా ఉండి ఆదుకుంటామని బిజేపి జిల్లా ప్రధాన



కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం సుర్దేపల్లి గ్రామం నందు ఇటీవల వరద ముంపుకు గురైన బాధితులకు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మండల నాయకులు భవనాసి దుర్గారావు, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, నాయకులు సతీష్, విజయ్, పచ్చిపాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**-పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు డిమాండ్**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు డిమాండ్ చేసారు. శుక్రవారం పిఆర్‌టియు నేలకొండపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో రాజేశ్వరపురం, ఆరెగూడెం, శంకరగిరితండా అమ్మగూడెం, కోనాయి గూడెం, కొర్లగూడెం ప్రభుత్వ పాఠశాలలతో పాటు స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పిఆర్‌టియు నేతలు సందర్శించి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ పెండింగ్ డిఏ బిల్లులు విడుదల చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పిఆర్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు టి.రత్నకుమార్, రమేష్, సంఘం నాయకులు శ్రీనివాస్, హరిత, జాన్సీ, సత్యనారాయణ, మాధవరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ కాలువ గండ్లు పూడ్చి వెంటనే నీటి సరఫరా చేయాలి

**-మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
గండ్లు పడిన సాగర్ కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు జరిపి పంట పొలాలకు సాగునీరు సరఫరా చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం బోదులబండ గ్రామం నందు సిపిఎం గ్రామశాఖ ముఖ్య



కార్యకర్తల సమావేశం ఆపార్టీ నాయకుడు కట్టెకోల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్‌పి అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వలన వరదల వలన సాగర్ కాలువల కట్టలు తెగిపోయాయని ఆయన అన్నారు. రెండు వారాలైనా తెగిపోయిన ఎన్ఎస్‌పి కాలువ కట్టల మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. యుద్ధప్రాతిపదికన కాలువ కట్టల గండ్లు పూడ్చి సాగర్ నీళ్ళు సరఫరా చేయాలని లేని పరిస్థితులలో ఇప్పుడు వేసిన నాట్లు ఎండిపోయే ప్రమాదంలో ఉండి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం వెంటనే సాగర్ నీళ్ళు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఎన్ఎస్‌పి కార్యాలయం ముందు ఆందోళన చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి చింతలపాటి భాస్కరరావు, నాయకులు కట్టెకోల చిన్నికృష్ణ, ఆలపాటి సీతారామారావు, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీని బాధ్యతగా నేర్చుకోవాలి

*ముదిగొండ సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త) :*
జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యడవల్లి జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు యం. నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ భాషల్లో హిందీ ప్రముఖ భాష అని విద్యార్థులందరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. భాషలన్నింటికీ రాజభాష చదవడం రాయడం మాట్లాడటం సులభంగా ఉంటుందని తద్వారా విద్యార్థులు హిందీని బాధ్యతగా భావించి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమల్ల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు కామేపల్లి ఎంపీ సెంటర్‌లో మహా అన్నదానం

**ఉత్సవ కమిటీ కన్వీనర్ మహంకాళి రామనరసయ్య**

*కామేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
కామేపల్లి ఎంపీ సెంటర్‌లో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 37వ,వార్షికోత్సవం సందర్భంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మహంకాళి రామనరసయ్య,ప్రతినిధులు,సభ్యులు శుక్రవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయంతం చేయాలని వారు కోరారు. తొలుత వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతోపాటు పండుగ వాతావరణం నెలకొంది.




# వినాయకుని సేవలో తరించిన పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం పండితాపురం కొత్త కాలనీ సెంటర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఏడవ రోజు శుక్రవారం జరిగిన విశేష పూజలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కారేపల్లి సిఐ బి.తిరుపతి రెడ్డి పూజానంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్, తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి ప్రతి రూపమే వినాయక రూపమని, ప్రకృతిలోని మట్టి ద్వారా తయారుచేసిన గణపతి రూపంలో మళ్లీ ప్రకృతిలోనే నీటిలో నిమజ్జనం చేస్తున్నామని, ఇందులోనే నిగూఢమైన ఆధ్యాత్మికత దాగున్నదని, ప్రకృతిని పరిసర ప్రాంతాలను, స్నేహితులను బంధువులను, సాటి మనుషులను కులాలు, మతాలు రాజకీయాలకతీతంగా ప్రేమించాలని పిలుపునిచ్చారు.గతంలో 1893లో మహారాష్ట్రలోని పూణేలో గణేష్ నవరాత్రుల మండపాలు స్వాతంత్ర పోరాట యోధుడు గోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో నాటి పాలకులైన బ్రిటిష్ వారిని పారద్రోలటానికి యువతను ఐక్యం చేయడానికి, పోరాట స్ఫూర్తి కలిగించడానికి ప్రారంభించడం జరిగిందని.ఈ రోజు ప్రతి ఊరిలో ప్రతి వీధిలో వినాయకుడు విశేష పూజలు అందుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో, విశేష పూజలో వేలాది మంది పాల్గొని తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్,మాజీ సర్పంచ్ కస్తూరి బాయి, కొమ్మినేపల్లి మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు, ఎలపోతుల మహేష్, మైనారిటీ నాయకులు ఎస్.కె రబ్బాని పాషా, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, జలగం శ్రీను, బానోతు లక్ష్మ, బొమ్మగాని పిచ్చయ్య, చల్ల నాగేశ్వరరావు ,తురక భిక్షం,దేరంగుల తిరుపయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగశంకర్, గొడుగు సాయి,బానోతు లక్ష్మీ, తురక వీరబాబు, గంట శ్రీను, గణేష్ నవ రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**విగ్రహాల రూట్‌మ్యాప్ ముందుస్తుగానే నిర్దేశించుకోవాలి**

**వినాయక నిమజ్జనం అంశంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 16న సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం అధికంగా జరుగుతుందని మంగళవారం కూడా విగ్రహాల నిమజ్జనం కొనసాగుతుందని ఇందుకోసం అధికారులు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకొని సిద్ధం కావాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి సంబంధించి ఖమ్మంనగరం, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులతో, ఊరు పెద్దలతో ముందస్తుగానే సమావేశాలు నిర్వహించి ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని అధికారులు ముందస్తుగానే పరిశీలించి అక్కడ అవసరమైన అన్ని జాగ్రత్తలు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ విగ్రహం నిమజ్జనం అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్‌లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనం సమయంలో ఊరేగింపు సీరియల్ నెంబర్‌గా రూట్ మ్యాప్ కేటాయించాలని వినాయక ఊరేగింపు రూట్లలో ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండవద్దని, విగ్రహం హైట్ ప్రకారం ఎక్కడ విద్యుత్ తీగల వల్ల ఇబ్బంది కాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు.వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిబిరాలను,ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు అందుబాటులో పెట్టుకోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, గణేష్ నిమజ్జనానికి త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మెడికల్ లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో ఉండాలన్నారు.

**- గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు, భద్రత -**

గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. సెప్టెంబర్ 16న వెయ్యికి పైగా విగ్రహాలు, సెప్టెంబర్ 17న 800 నుండి 900 వరకు విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉందని, దీనికి వీలుగా ప్లాట్‌ఫారం వద్ద అవసరమైన క్రేన్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లతో పాటు పడవలను అందుబాటులో ఉంచాలని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.

ట్రాఫిక్ ప్రణాళిక ప్రకారం వినాయక విగ్రహాలు వచ్చే విధంగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వినాయక ఊరేగింపులో ముఖ్యమైన ప్రాంతాలలో వాహన మెకానిక్‌లు అందు బాటులో ఉండేలా చూసుకోవాలని పోలీస్ కమీ షనర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అట వీ అధికారి సిద్ధార్ధ విక్రమ్‌సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, రెవిన్యూ అధికారి ఎం.రా జేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**- షీటీమ్స్, ఏహెచ్‌టీయూ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**



మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ తరఫున ఏరానరపటు చేసిన టీజీడబ్ల్యూఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీటీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీటీమ్స్, ఏహెచ్‌టీయూ కార్యాలయాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహిళలపై లైంగిక వేదింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్‌మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీటీమ్స్‌ను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా షీటీమ్స్ నంబర్ - 8712682131 నంబర్‌కు కాల్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీటీం కారానయలయానికి పిలిచి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పరిస్థితిని బట్టి నింధితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, బాలికలకు మహిళలపై ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీటీమ్‌ను సంప్రదించాలని తెలియజేశారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో రైల్వే స్టేషన్, బస్టాండ్‌లు, కళాశాలల వద్ద షీటీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం అని, మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరి చేయించడం, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం ఇలాంటివి జరగకుండా జిల్లాలో ఈ టీమ్ పనిచేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు, 47 పెట్టీ కేసులు, 92 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌లు నాగరాజు, శ్రీనివాస్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్, ఆర్‌ఐలు సుధాకర్, రవి, లాల్‌బాబు, కృష్ణారావు, షీటీమ్స్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి, ఆర్‌ఎస్సై రమాదేవి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# తేలని మాయమైన పైపుల లెక్క

**వేంసూరుకు 16వేల పైపులు మంజూరు**

**పైపుల అదృశ్యం వెనుక ప్రముఖుల హస్తం ..!**

**సజావుగా పైపులు రికవరీ అయ్యేనా ...?**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆస్తులు మాయమైనా, దొంగ తనానికి గురైనా అట్టి ఆ స్తులను రక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. నూటికి నూరు శాతం రికవరీ చేయాల్సిన బాధ్యత వారిదే. కోట్లాది రూపాయాల విలువైన పైపుల విషయం వార్త దినపత్రికలో ప్రచురించే వరకు సంబంధితశాఖ పట్టించుకోకపోవడమే కాకుండా ఇప్పటి వరకు అట్టి పైపుల లెక్క తేల్చలేక సంబంధితశాఖ అధికారులు మీన మేషాలు లెక్కవేయాడాన్ని ఆశాఖ తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. వేంసూరు మండలానికి ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖకు ఇంట్రా విలేజ్ పథకం కింద దాదాపు మూడేళ్ల క్రితం 16 వేల పైపులు



మంజూరు చేయడం జరిగిందని అధికారుల ద్వారా తెలిసింది. ఇట్టి పైపులు 8,10, 12,14 అంగులాల మందంలో 20 అడుగుల పొడవులు సుధాకర్ పీవిసి పైపులు తయారీ కంపెనీ నుండి నేరుగా సత్తుపల్లి మండలం, రామగోవిందాపురం ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ వారి ప్రాంగణంలో ఈ పైపులను నిల్వ ఉంచడం జరిగింది. ఈ పైపులు ఎంతో విలువైనవిగా, క్వాలిటీతో ఒక్కొక్క పైపు ఖరీదు దాదాపు రూప. 10 వేలు వరకు ఉంటుందని ఇంతటి విలువైన పైపులను అడ్డగోలుగా రక్షణలేని ప్రాంతంలో ఉంచడం వల్ల ఇష్టానుసారంగా వందలాది పైపులు ఎవరు పడితే వారు దొంగతనంగా ఎత్తుకెళ్లారని, మరి కొన్ని పైపులు ప్రముఖుల అండదండలతో వీటిని ఉపయోగించుకున్నారనే ప్రచారం జరుగుతుంది. కాంట్రాక్టర్ల పేరుతో, ప్రముఖుల పేరుతో విలువైన ఈ పైపులు ఇష్టానుసారంగా అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా వ్యవహరించిన తీరును సంబంధితశాఖ ఇప్పటి వరకు శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో ప్రజలు త్రాగునీటి కోసం అని ఉపయోగించగా, మరి కొన్ని ప్రాంతాల్లో పైపులు వేయకుండా మిగిలిన వాటిని వ్యవసాయ బోర్లకు కేసింగ్ పైపులకు చాలా మంది ఉపయోగించుకున్నారని,మరి కొన్ని పైపులు కాంట్రాక్టర్, కొందరు ప్రముఖుల సహకారంతో క్రయ విక్రయాలు చేసుకొని సొమ్ము చేసుకున్నట్లు ప్రజల నుండి తీవ్రంగా ఆరోపణలు వస్తున్నాయి.

**పైపు లైన్ల ఏర్పాటుల్లో అవకవతకలు :**

ఇంట్రా విలేజ్ పేరుతో ప్రజలకు గ్రామాల్లో త్రాగునీరు అందించాలని నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేంసూరు మండలానికి మంజూరు చేసిన 16 వేల పైపులను మండలంలో దాదాపు 95 కి. మీటర్ల దూరం పలు గ్రామాల్లో ఏర్పాటు చే యడం జరిగిందని తెలిసింది. ఇట్టి పైప్ లైన్ల నిర్మాణంలో ఎస్టిమేట్‌లకు అనుగుణంగా గ్రామాల్లో పైపుల నిర్మాణాలు జరగలేదని, ఆయా గ్రామాల ( ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. పైపులైన్ల ఎస్టిమేట్ ప్రకారం మీటరు లోతు. ఏరియాలను బట్టి అడుగు లేదా రెండు అడుగుల వెడల్పుతో మిషన్ సహాయంతో గోతులు తీసి వేయాల్సి ఉంది. అలాంటిది కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా, ఎస్టిమేట్‌లకు విరుద్ధంగా తక్కువ లోతులో ఈ పైపులు ఏర్పాటు చేశారని, కొన్ని చోట్ల దారుణంగా భూమి పైనే కనిపిస్తున్నాయని, ఈ నిర్మాణాల తీరుపై అక్రమాలు జరిగాయని, మండలంలో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా, మండలంలో వాస్తవంగా ఎన్ని కిలోమీటర్లు పైపు లైన్లు వేశారు ? ఎన్ని పైపులు మిగిలాయి... ..? ప్రభుత్వంకు ఎన్ని నిల్వ పైపులు ఎన్ని స్వాధీనం చేశారు ... ? అధికారికంగా రికార్డ్ ఎంత చేశారు అనేది సంబంధిత అధికారులు లెక్క తేల్చాలని మండల వాసులు కోరుతున్నారు.